మా వద్ద కొనండి
"ఆల్విన్" స్టీలుఫర్నీచరు,
బట్టల వాషింగ్ మెషీన్లు, "రెఫ్రిజిరేటర్లు"
పంకజా కమ్షియల్
కార్పొరేషన్
(H. O.) విజయవాడ-2.
బ్రాంచీలు: గుంటూరు, భీమవరం.

ఆంధ్రపత్రిక

FOUNDER: KOTHARAKA K. NAGESWARA RAO

బుధవారం 17-4-1963 ★★★ THE ANDHRA PATRIKA · MADRAS 6 పుటలు 7 నయాపైసలు

మద్రాసు ఎస్. ఎస్. రోడ్ లోని
బ్రాంచ్ కలిగిన కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ బీచ్ రోడ్,
కలకత్తా-1.

సహకార సేద్యం తీరుతెను లపై ప్రభుత్వం దర్యాప్తు

గాడ్గిల్ అధ్యక్షులుగా సంఘాన్ని వేయనున్నట్లు మంత్రి శ్రీ డే వెల్లడి

దక్షిణప్రాంతాలలో పనిలో మాంద్యం: గ్రామీణ వ్యవసాయ పథకాలపై రాష్ట్రాలకు కేంద్రంనుంచి ఆదేశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:

దేశంలో సహకార సేద్య వ్యవహారం ఏ విధంగా కొనసాగుతున్నదీ పరిశీలించేందుకు ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్ అధ్యక్షుడుగా ఒక సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం నియమించబోతున్నట్లు సమాజ వికాస సహకార శాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. డి. మిశ్రా నేడు లోక్‌సభలో శ్రీ దక్షిణామూర్తి ప్రశ్నకు సమాధానంగా వెల్లడి చేశారు.

దక్షిణ రాష్ట్రాలలోను, తూర్పు ప్రాంతాలలో ఈ సహకార సేద్యపు పద్ధతి త్వరితగతిని కొనసాగడం లేదని, ఆ ప్రాంతాలలో పని కొంత మందంగా సాగుతున్నదని గూడా శ్రీ మిశ్రా తెలియజేశారు.

జరిగిన రెండు సంవత్సరాలలోను దక్షిణ ప్రాంతంలో 145 సహకార వ్యవసాయ సంఘాలు, తూర్పుప్రాంతాలలో 103 సంఘాలు మాత్రమే ఏర్పాటైనాయి. గ్రామీణప్రాంతాలలో 271 సహకారసంఘాలు ఏర్పడ్డాయి. జరిగిన రెండు సంవత్సరాలలో వ్యవసాయ కూలీలు సభ్యులుగల సహకార సమితి, వ్యవసంఘాలు 380 దాకా ఏర్పడ్డాయని గూడా ఆయన చెప్పారు.

ఈ చక్రవర్తి మంత్రిత్వ ప్రభుత్వభూములనుగురించి, ఆ భూములను సహకార సేద్యక్షేత్రాలను ఆక్రమించడాన్ని గురించి, జాతీయ సహకారసేద్యసంఘం ఆ భూములను ఇట్లా భూమి లేని రైతుకిచ్చడాన్ని గురించి చేసిన సిఫార్సులను గురించి ప్రశ్నించారు. దండకారణ్యంలో పడునుచేసిన భూమిని తూర్పు బెంగాల్‌నుంచి వచ్చిన కాందిశీకులకు ఇవ్వడమును గురించి అడిగారు.

శ్రీ మిశ్రా ఇట్లా సమాధానంచెప్పారు "గత రెండు సంవత్సరాలలో భూమిలేని రైతులలో 380 సహకార వ్యవసాయ సంఘాలు ఏర్పాటు చేయబడినాయి. దండకారణ్యంలో గూడా పడును చేయబడిన నేలలు సహకార సంఘాలవారు కావాలన్న నిర్ణయం జరిగింది. త్వరలోనే ఈ కార్యక్రమం అమలు జరుగుతుంది."

ఆచార్యభావే సేకరించిన భూమిలో ఎంత భాగం వ్యవసాయ కూలీలకు ఇవ్వబడింది? ఎంత శాతం సహకార సంఘాలుగా వ్యవస్థీకరింపబడింది? అని శ్రీ కామత్ ప్రశ్నించారు.

అందుకు సమాజ వికాసమంత్రి శ్రీ ఎస్. డి. మిశ్రా సమాధానం చెప్పారు: భూమి దానం వచ్చిన భూమిని పొందినవారు ఆ భూమిని స్వంతంగా వ్యవసాయం చేసుకోవాలనే నైజాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇటీవలనే ఇట్టి భూములను సహకార వ్యవసాయ కార్యక్రమం క్రిందికి తీసుకురావాలని భూమిదాన కార్యకర్తలను ఒప్పించడానికి ప్రభుత్వం పూనికపహించడం మొదలుపెట్టింది.

గ్రామీణ వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమం

రాష్ట్రాలకు కేంద్రంనుంచి ఆదేశాలు

గ్రామీణ వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమాలను రచించడం, అమలుజరపడం మొదలైన వ్యవహారాలనుగురించి కేంద్రం అన్ని రాష్ట్రాలకు విశదమైన ఆదేశాలను పంపించిందని ఇంకోప్రశ్నకు సమాధానంగా శ్రీ మిశ్రా చెప్పారు. ఈ కార్యక్రమాలను గ్రామ పంచాయతీలు తయారు చేయవలసివుంటుందని, ప్రతి గ్రామానికి ఇట్టి పథకం వుండాలని ఆయన అన్నారు.

"ఈ కార్యక్రమాల మరలించడంలో గ్రామ సహకారులు సహాయాన్ని పొందవచ్చు" అని బిభూతి మిశ్రా ప్రశ్నకు సమాధానంగా శ్రీ ఎస్. డి. మిశ్రా పేర్కొన్నారు.

వాషింగ్‌టన్‌లో భూతలింగం బృందం

ఏప్రిల్ 26 వ దాకా

సైనిక సహాయంపై చర్చలు

వాషింగ్టన్, ఏప్రిల్ 16: శ్రీ భూతలింగం నాయకత్వాన భారత ప్రతినిధి బృందం నిన్న ఇక్కడికి చేరుకున్నది.

చైనా తండయాత్రక్రమానికి తట్టుకునేందుకు అవసరమైన సహాయాలు, దీర్ఘకాలిక సైనిక సహాయాన్ని గూర్చి ఈ బృందం వారు ఇక్కడ ఉన్నతోద్యోగులతో చర్చిస్తారు.

ఏప్రిల్ 26 దాకా ఈ బృందం వాషింగ్టన్‌లో వుంటుంది.

ఆ. రికా. బ్రిటన్ సభ్యులు భారతదేశానికి రక్షణ అవసరాలను పరిశీలించి చేసిన సిఫార్సులదృష్ట్యా ఇప్పుడు ఈ చర్చలు జరుగుతాయి.

అధికారభాష

రాజాజీ హెచ్చరిక

మద్రాసు, ఏప్రిల్ 16: ఇకముందు కూడా ఇంగ్లీషే అధికారభాషగా ఉండాలని, హిందీనిక్కడ మేలాగానీ, మరొక విధంగానీ దాని స్థానంలో ప్రవేశపెట్టే పథకమేమీ ఉండరాదనీ శ్రీ సి. రాజగోపాలాచారి ఈ వారం "స్వరాజ్య" పత్రికలో వ్రాస్తూ సూచించారు.

అధికారభాష బిల్లులో పేర్కొన్న "సహస్థాయి" "సమీక్షాంశాల" అర్థం హిందీ భాషేతరులు నెత్తిన ఖడ్గం వ్రేలాడగట్టటమేనని, దానిని అనుమతించరాదని హెచ్చరించారు.

"రాజ్యాంగంలోని 17 వ విభాగాన్ని తొలగించి ప్రత్యేక పరిస్థితి ఉత్పన్నమైనప్పుడు ఉపయోగించే ఉపబంధం మాదిరి అయినా సరే, దీనిని ప్రత్యేకించి ఆంగ్లభాషకు బదులుగా హిందీని ప్రవేశపెట్టే ప్రయత్నం జరిగితే, యావద్భారతీయులూ తమతమ దారులను ప్రకటించటం జరుగుతుంది. "సహస్థాయి భాష" అన్న పదజాలమే ద్వంద్వార్థానికి అవకాశమిస్తోంది. ఇట్లా పేర్కొనటం ఏ మాత్రం సంతృప్తికరంగా లేదు. గతంలో లాగనే ఇకముందు కూడా ఆంగ్లమే అధికారభాషగా ఉండాలి. క్రమేణా గానీ, మరొక విధంగా గానీ హిందీని దానిపై పెట్టే పథకమేమీ ఉండరాదు." అని ఆయన స్పష్టం చేశారు.

ఏప్రిల్ 10 న చైనా, 144 మంది భారతీయ యుద్ధఖైదీలను మెక్‌మాహన్ శ్రేణివద్ద భారత రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించినది. రెడ్‌క్రాస్ ప్రతినిధులు, విడుదలైవచ్చిన భారత సైనికులకు బట్టలు, సిగరెట్లు బిస్కట్లు, టాయ్‌లెట్ వస్తువులు పంచిపెడుతున్న దృశ్యం.

పంచాయతీ సమితుల వ్యవహారంలో

సంస్కరణలకు ప్రభుత్వ సంకల్పం

రెండేసి సమితులకల్పడమో, తాలూకా స్థాయిలో ఏర్పాట్లుచేయడమో ఆలోచనమన్నటు ముఖ్యమంత్రి వెల్లడి

కాళహస్తి, ఏప్రిల్ 16:

రెండేసి పంచాయతీ సమితులను కలపడమో లేక తాలూకా స్థాయిలో మాత్రమే సమితులను వుంచడమో - ఈ విషయాన్ని ప్రభుత్వము పరిశీలిస్తున్నది - అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ నీలం సంజీవరెడ్డి తొట్టంచేరులో మాట్లాడుతూ తెలియజేశారు.

కాళహస్తి తాలూకా తొట్టంచేరు పంచాయతీసమితి భవనాలకు మొన్న శంకుస్థాపన చేసిన సందర్భంగా సమర్పించబడిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ ముఖ్యమంత్రి యింకా యిలా అన్నారు. "పంచాయతీ సమితులు 4,5 సంవత్సరాల క్రితం పెట్టుకున్నాము. సమితుల విజయానికి అందరూ కృషిచేయాలి. ఈ కొత్తవిధానములో లోపాలుంటే ప్రభుత్వవృద్ధికితేవచ్చు. మనప్రభుత్వ విధానాలను యితరరాష్ట్రాలతో పోల్చి చూచాము. కొన్నిమార్పులు తేదలచాము. సమితి సిబ్బంది ఖర్చు ఎక్కువగా వుంటున్నది.

మనము అభ్యుదయపంథాలో ముందుకు సాగిపోతూండటము చూచి ఓర్వలేని చైనావారు మనపై దండెత్తడం నివారకరం. రక్షణ భారం మనపై వున్నది. అందుకు ఇటు రాష్ట్రానికు అటు కేంద్రము నన్నులు ఎక్కువగా చేయుకతప్పలేదు. రక్షణనిధికి రు 4 కోట్లు వసూలుచేశాము. 100 నుంచి డాక్టర్లను అడిగితే 160 మందిని పంపగలిగాము.

మన రాజ్యాంగములోగాని, యంత్రాంగములోగాని తప్పులుండవచ్చు. మూపెట్టిన పరిస్థితులలో ముఖ్యమంత్రిగా సాగిపోతాను.

పార్థసారథి తరువాత, శ్రీ బీరంరామిరెడ్డి సభను ప్రారంభిస్తూ, గ్రామాల అభివృద్ధిపరచుకొనుటకేగాని వస్త్రపరచుకొని, అధికారవర్గాలు తమవర్గాలకు వసూలు చేయుటకు కాదని తెలుసుకోవాలన్నారు. సబ్సిడీకింద ఇచ్చేడబ్బు మారుమూలగ్రామాల రైతులకు సక్రమంగా అందడములేదని ఫిర్యాదులు రావడము శోచనీయమన్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు ప్రెసిడెంట్ శ్రీ గోపాలుసాయుడు, శ్రీ జలరామిరెడ్డికి ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. సుబ్బారెడ్డి సన్మాన పత్రములు సమర్పిస్తూ, పంచాయతీలు కట్టెలకు, పచ్చిఆకులకు పర్మిట్లు ఇచ్చుటకు అధికారాలు ఇవ్వవలసిందిగా కోరారు. రహదారి బంగళాలో పురపాలనసంఘాధ్యక్షుడు శ్రీ జయరామరావు ముఖ్యమంత్రికి విజ్ఞాపనపత్రాన్ని సమర్పిస్తూ ఈ మునిసిపాలిటీలో మంచినీటిసమస్యలు, అగ్నిమాపకకేంద్రము, వస్త్రనుఖనిపిపై రెండు పంతెనల నిర్మాణము అవసరమని విన్నవించారు. (స్వ. వి.)

నాగాపాంతంలో విద్రోహానికి చైనా ప్రోత్సాహం వున్నదా?

పెకింగ్‌కు వ్యతిరేకంగా పనిచేస్తే చంపేస్తామని నాగులకు విద్రోహులు బెదిరింపు

సిల్చార్, ఏప్రిల్ 16:

ప్రస్తుతం నాగాపాంతంలో తిరిగి అల్లరులను ప్రారంభించిన విద్రోహులకు ఒక్క పాకిస్తాన్ అండగాక, చైనా అండ గూడా వున్నట్లు తెలుస్తున్నది.

అజ్ఞాతంగా పనిచేస్తున్న విద్రోహి కార్యకర్తలు నాగాప్రజలకు అందజేస్తున్న ఉత్తర్వులనుబట్టి, ఈ విద్రోహుల చైనాకు బ్యాసిస్టులతో సంబంధాలు ఏర్పాటు చేసుకున్నట్లే అనుమానించవలసివస్తున్నది.

ఈ ఉత్తర్వులలో ఈ విద్రోహులు నాగాప్రజలు చైనాకు విరుద్ధంగా పనిచేయవద్దని, భారతప్రభుత్వానికి, నాగాపాంతం ప్రభుత్వానికి తోడ్పడవద్దనీ, అటూ తోడ్పడేపక్షంలో కాల్చి చంపేస్తామని హెచ్చరిస్తున్నారు.

అంతేకాక చైనాకు విరుద్ధంగా పనిచేస్తే, జనాన్ని అపహరిస్తామని, సమష్టి జరిమానాలు విధిస్తామనికూడా బెదిరిస్తున్నారు.

ఈ విద్రోహ చర్యలనుగూర్చి పరిశీలకులు ఇంకోవిధంగాగూడా వ్యాఖ్యానిస్తున్నారు 1964 లో నాగాపాంతంలో ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నికలు జరక్కుండాను, నాగాపాంతంలో రాజకీయ వాతావరణం స్థిమితపడకుండాను చెయ్యాలని ఈ విద్రోహులు ఇప్పుడు ఈచర్యలకు దిగుతున్నట్లు పేర్కొనబడుతున్నది.

బర్మాలోని చిన్ పర్వతమండలం మీదుగా నాగవిద్రోహులు తిరిగి దేశంలో ప్రవేశించడంతో ఈ అల్లరులు ప్రారంభమైనాయి. 1962 లో ఈ విద్రోహులు జట్టు భారత సైన్యానికి తప్పించుకోవడం జరిగింది. వారి నాయకుడు "జనరల్" కైతోసేమా గూడా తప్పించుకుని తూర్పు పాకిస్తాన్ చేరుకున్నారు. ఇటీవల నాగాపాంతంలో ప్రారంభమైన అల్లర్లను తిరిగి ఇతడే నడిపిస్తున్నట్లు తెలియవస్తున్నది. పూర్వం పారిపోయినవారిలో సగం మంది విద్రోహులైన నాగా తిరిగి నాగాపాంతంలో ప్రవేశించి వుండవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

వీరు ఆయుధాలతో, మందుగుండు సామాగ్రి, దొంగ కరెన్సీతో దేశంలో ప్రవేశించి వుండవచ్చునని తెలుస్తున్నది. (వాఫెన్)

లండన్‌లో అణ్వాస్త్ర వ్యతిరేక ప్రదర్శనలు: 70 మంది అరెస్టు

పోలీసులతో ప్రదర్శకుల సంఘర్షణ

లండన్, ఏప్రిల్, 16:

అణ్వాస్త్ర వ్యతిరేకులకు, పోలీసులకు మధ్య లండన్‌లో సంఘర్షణ జరిగిన సందర్భంలో 70 మందిదాకా ప్రదర్శకులు అరెస్టు చేయబడినారు.

దాదాపు 35000 మంది ప్రదర్శకులు 4 రోజులపాటు ప్రదర్శనలు చేసుకుంటూ 60 మైళ్లదూరం నడిచి లండన్ చేరుకున్నారు. వీరికి, పోలీసులకుమధ్య హైడ్ పార్క్ సమీపంలో ఘర్షణ జరిగింది. చేతులు చేతులు కలిపి నిలబడి, అక్కడి రోడ్లపై రాకపోకలు నిలిచిపోయేట్లు ప్రదర్శకులు చేశారు.

ఒకసారి వీరిని పోలీసులు చెదరగొట్టినా, తిరిగి ఆ ప్రదర్శకులు అక్కడికే వచ్చారు. ఒక సందర్భంలో వీరికి పోలీసులకు జరిగిన సంఘర్షణలో పోలీసులు గుర్రాలుమీదనుంచి క్రింద పడ్డారు. శిరస్త్రాణాలు గిరిపోయినాయి. ఏపుడుపట్టుపెట్టుకొట్టి కర్రలు విసిరి, ప్రదర్శకులు పోలీసులను వీరికుపెట్టారు.

మైలు పొడుగునవున్న వీరి ఊరేగింపు ఇట్లా దక్షిణంగా విక్టోరియామీదుగాపోయి, అక్కడినుంచి ఉత్తరంగా వైట్‌హాలుకు చేరుకొని, హైడ్‌పార్క్ చేరింది. అక్కడ ప్రదర్శకుల సభ జరిగింది.

ప్రదర్శకులలో ఉద్రేకం కలవాళ్లు పోలీసులతో ఘర్షణపడుతూవుంటే వారి నాయకులు వచ్చివారిని శాంతింప చేస్తూవచ్చారు.

ఈ ప్రదర్శకులలో శాసనోల్లంఘనవాదులు 100 మందిగూడా వున్నారు. వారు ఈ ప్రదర్శకుల బ్రిటిష్ ప్రధాని తాత్కాలిక నివాసగృహం అడ్మిరాలిటీ హౌస్‌ముందుచేరి బైఠాయింపు సత్యాగ్రహం జరుపవలసిందిగా అడేశించారు.

ఈ ఊరేగింపు సందర్భంలో ప్రదర్శకుల రహస్య సమాచారపత్రాలను పంచిపెట్టారు. అందులో బ్రిటన్‌మీద అణ్వాస్త్ర దండయాత్ర [illegible] ప్రభుత్వం నివారించుటకు [illegible] తీసుకోవలసిందిగా పేర్కొనబడింది. పోలీసులువచ్చి, ప్రదర్శకులను అరెస్టుచేస్తూవుంటే, వారు "ఇదిగో మీ రహస్యం" అంటూ ఆ పత్రాలను పోలీసులపై విసిరికొట్టారు.

అరెస్టు చేయబడిన వారిపై వివిధ నేరాలను ఆరోపించి విచారణకు నిల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

రస్సెల్ ప్రకటన

అణ్వస్త్రయుద్ధం వస్తే బ్రిటన్ నడిపించే పద్ధతిగూర్చి ప్రభుత్వం చేస్తున్న సన్నాహాలను ఖండిస్తూ లార్డ్ బెర్ట్రాండ్ రస్సెల్ ఒక ప్రకటన చేశారు. ఎక్కడో నేలఅడుగున కట్టిన బంకర్లోతప్ప ప్రజాజీవనం అట్టి యుద్ధంలో అసాధ్యం అయిపోతుందని ప్రభుత్వము గ్రహించినట్లు ఈ ప్రయత్నాలవల్ల అభివ్యక్తం అవుతున్నదని, అక్షరాలా దీనం చస్తూవుంటే, ఈ బంకర్లో దాక్కున్న ఉద్యోగులు తమ్ముతాము ఎలా కోవలసి వస్తుందని అన్నారు.

అణ్వస్త్రయుద్ధం వస్తే 450 లక్షల మంది ప్రజలను రక్షించేందుకు వీలుగా భూగర్భగృహాల పథకం ఒకటి తయారుచేయబడిందని, ఈ పథకం నిర్వహణకు ప్రధాన కార్యాలయంక్రింద 12 అట్టి గృహాలు నిర్మించ బడుతున్నాయని డెయిలీ మెయిల్ పత్రిక వ్రాస్తున్నది. ఈ కట్టిన బంకరు వంటి గృహాలలో ప్రాంతీయ ప్రభుత్వాలు నెలకొల్ప బడతాయట.

ఆడంబరాలను విడనాడండి దేశసంపదను వృథా కానీయకండి

న్యూజిలాండ్‌కు టి. టి. కే. యాత్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: ఏప్రిల్ 20 న కేంద్రమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి న్యూజిలాండుకు బయలు దేరి పోతున్నారు. న్యూజిలాండునుంచి తిరిగివస్తూ ఆయన [illegible] దర్శిస్తారు.

ఆయన దేశం తిరిగి చేరుకునేటప్పటికి ఏప్రిల్ అంతం అవుతుంది. అప్పటికి శ్రీ భూతలింగం బృందం తిరిగి వస్తుంది. ఆ తర్వాత, అనగా మేలో (మే 6 న) ఆయన అమెరికా, బ్రిటన్‌లలో పర్యటనకు బయలు దేరుతారు.

శాంతి పర్యవేక్షక సంఘం ఎన్నికలు

జఫుల్లాఖాన్‌కు ఉపాధ్యక్ష పదవి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:—సమితి తాలూకు శాంతి పర్యవేక్షక సంఘానికి జరిగిన ఎన్నికలలో పాక్ ప్రతినిధి శ్రీ మహమ్మద్ జఫుల్లాఖాన్ ఉపాధ్యక్షులుగా ఎన్నిక అయినారు.

అధ్యక్షుడుగా ఉరుగ్వే ప్రతినిధి ఎన్నిక అయినారు.

దేశఐక్యతకు భంగం లేకుండా మాత్రమే హిందీకి ప్రోత్సాహం

1965 తర్వాతగూడా ఇంగ్లీషు చలామణికి నెహ్రూ వాగ్దానం

ఢిల్లీ, ఏప్రిల్ 16:

భారతదేశం అధికారభాషగా రూపొందిదానికి హిందీకి ఎటువంటి ప్రోత్సాహాన్నైనా ఇవ్వవచ్చునని, అయితే అది భారతదేశంయొక్క ఐకమత్యం దెబ్బతినేవిధంగా మాత్రం జరగరాదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గంలో విశదంచేసినట్లు తెలుస్తున్నది.

హిందీకి ప్రోత్సాహంకంటే, దేశం ఐకమత్యం అత్యధికంగా ప్రధానమైనదని ఆయన హెచ్చరించినట్లు గూడా తెలియవస్తున్నది.

పార్లమెంటు ముందువున్న అధికారభాషా బిల్లుపై పార్టీ కార్యవర్గంలో చర్చను ప్రారంభిస్తూ, 1965 తర్వాతగూడా ఇంగ్లీషు భాషయొక్క చలామణీని ఆయన గట్టిగా సమర్థించినట్లు గూడా తెలియవస్తున్నది.

"ప్రభుత్వం అందుకు వాగ్దానంచేసింది. ఆ వాగ్దానాన్ని పాలిస్తుంది" అని ఆయన అన్నారట.

ఈ సందర్భంలో ఈ బిల్లుపై 75 విసిపోలపాటు చర్చజరిగింది. తిరిగి 19 న పార్టీ సర్వసభ్య సమావేశంలో చర్చ జరుగుతుంది.

సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఈ బిల్లుపై తమ ఇష్టాలు వచ్చినట్లు మాట్లాడవచ్చు కాని ఏప్రిల్ 23 న ఈ బిల్లు లోక్‌సభలో చర్చకువచ్చినప్పుడు మాత్రం పార్టీ ఆదేశం ప్రకారం నడుచుకోవలసి వుంటుంది.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ

లోక్‌సభలో సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

విశాఖపట్నంనద్దగల బైండర్ల ప్రాంతంలోను, బహారిహోస్పేట, గోవా ప్రాంతాల్లోను, ముందు ముందు ఉక్కుకర్మాగారాలు నెలకొల్పడానికి గల అవకాశాలను గురించి పరిశీలించటానికి ప్రాథమిక దర్యాప్తు జరుగుతున్నదని ఉక్కు-భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో ప్రకటించారు.

సేలంఉక్కుకర్మాగారం విషయంలోదస్తూర్ కంపెనీ వారిని ప్రాజెక్టు నివేదిక తయారు చేయవలసినదిగా కోరి ఉన్నామని, తమశాఖ అధికారులపై జరిగిన చర్చకు సమాధానంగా మంత్రి తెలిపి చేశారు ఈ నివేదిక ఆధారంగా ఆ ప్రతిపాదనను పూరి కాగలదని ఆశిస్తున్నామంటూ అటుతరువాత యీ ప్రాజెక్టు క్రమంగా అమలు పరుచటానికి వీలైనంతవరకు సమస్త చర్యలు తీసుకోవగలమన్నారు.

బోకారో ఉక్కు కర్మాగారాన్ని అమెరికన్‌సహాయ సహకారంతో ప్రభుత్వరంగంలో నెలకొల్పగలమనే ఆశిస్తున్నామన్నారు.

మూడవ ప్రణాళికకు ఉక్కు విషయంలో నిర్దేశించిన కోటి టన్నుల లక్ష్యం, సవరించని క్రమం తెలిపి చేశారు ఈ నివేదిక ఆధారంగా [illegible] ప్రతిపాదనను పూరి కాగలదని ఆశిస్తున్నామంటూ అటుతరువాత యీ ప్రాజెక్టు క్రమంగా అమలు పరుచటానికి వీలైనంతవరకు సమస్త చర్యలు తీసుకోవగలమన్నారు.

నల్లవజ్రాలకు మొదటి పంచవర్షపరంలో కోటి టన్నులు కాకపోయినా 90 లక్షలటన్నులైనా సాధించటం సాధ్యం కాగలదనీ భావిస్తున్నామన్నారు.

ప్రకటన

నా కుమారుడు మోహన్‌రావు 11-4-63 న కాలధర్మము నొందినాడు. మా కుటుంబీకుడు పెద్దకర్మ 20-4-63 (శనివారము) తెనాలికి 4 మైళ్ళలోనున్న నా స్వగ్రామమైన యడ్లపల్లిలో జరుపబడును గాన బంధువులకు, మిత్రులకు ఇతర పెద్దలకు తెలియజేయడమైనది. ఇట్లు,

యడ్లపల్లి 13-4-63 } ఆలపాటి వెంకటరామయ్య.

రూమిపాన ఆచారం
వెలిగే అగ్గిపుల్లను విసరరాదు!

సిగరెట్‌ను ముట్టించునప్పుడు, ప్రత్యేకంగా, ఇంటిలోపలగాని, గాలిలోగాని, అగ్గిపుల్లను మరియొకరికెదురుగా కొట్టకుండుట యుక్తం. మీరు అట్లుచేసే యదల, అగ్గిపుల్లతల, నారీమణి చీరెమీద ఎగిరిపడి ప్రమాదకరమగుట సంభవము.

రూమిపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి
పనామా



ఇవి వివరి ధమ్ము పరమా మంచిది.

ప్రత్యేక సంప్రదింపు కర్తలు: గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-58.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమలో గొప్ప భారీయ సంస్థ

GT 611 TEL. Greens' Advts.

దేశరక్షణ శాఖ ఉత్పత్తి ఆర్గనైజేషన్ కావలెను

(ఎ) ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ ఇన్‌స్ట్రుమెంట్స్, డెరాడూన్ వారికి:

(i) అసిస్టెంటు ఫోర్మెన్ - ఒకరు: జీతం స్కేలు రు. 370-20-450-25-500. అర్హతలు: ఇన్‌స్ట్రుమెంట్సు టెక్నాలజీలో డిగ్రీ లేక దానికి సమానము మరియు పెద్దలు యేండ్ల అనుభవంగల ప్రత్యక్షానుభవము లేక సెకండ్ క్లాస్ ఫిజిక్స్ ఎం.ఎస్‌సి. మరియు గుర్తింపబడిన ఫ్యాక్టరీలో గాని సర్వీస్‌లో గాని 5 యేండ్ల అనుభవము.

(ii) II వ గ్రేడ్ చార్టిమన్ - ఒకరు (పెద్దల్ల లెగలకు కేటాయింపబడినది) జీతము: రు. 250-10-290-15-380. అర్హతలు ఇన్‌స్ట్రుమెంట్సు టెక్నాలజీలో డిగ్రీ లేక దానికి సమానము లేక సెకండ్ క్లాస్ ఫిజిక్స్ ఎం.ఎస్‌సి.

(iii) III వ గ్రేడ్ టెక్నికల్ అసిస్టెంట్ - ఇద్దరు (పెద్దల్ల కులము:/తెగల అభ్యర్థులకు ఒక్కొక్కటికి ఒక్కొక్క ఖాళీ కేటాయింపబడినది) జీతము: రు. 175-6-205-బి-7-240 (పదవులకు). అర్హతలు: టెక్నికల్ లో సెకండ్ క్లాస్ డిప్లమా లేక దానికి సమానము లేదా పదేండ్ల శిక్షణ లేక దానికి సమానమైన అర్హతలు గల అభ్యర్థులకు) వయసు రు. 150-5-170-6-205-బి-7-240 (పదవులకు). అర్హతలు: టెక్నికల్ లో సెకండ్ క్లాస్ డిప్లమా. లేక మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లమా. ప్రత్యక్షానుభవము.

(ఇ) టెక్నికల్ ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ ఎలెక్ట్రికల్, బెంగుళూరువారికి:

(i) సీనియర్ స్టోర్ కీపర్ II వ గ్రేడ్ - ఒకరు: (పెద్దల్ల తెగలకు కేటాయింపబడినది). జీతం: రు. 335-15-425. అర్హతలు డిగ్రీయు మరియు గవర్నమెంటు శాఖలో గాని, పేరుగాంచిన ఫరమునందు గాని స్టోర్ కీపింగ్, సరుకుల కొనుగోలు & నిల్వలు (వయసులో 5 యేండ్ల అనుభవము. కెపాసిటీ అండ్ ఎలక్ట్రాక్ స్టోర్స్‌నందుగల అనుభవము గమనింపబడును.

(ii) సీనియర్ స్టోర్ కీపర్ II వ గ్రేడ్ - ఒకరు: (పెద్దల్ల తెగలకు కేటాయింపబడినది). జీతము: రు. 250-10-290-15-380. అర్హతలు: డిగ్రీ మరియు (పజ్ఞుల శాఖలలో గాని పేరుగల ఫరమునందు గాని, స్టోర్స్ కీపింగు, పాక్యూర్‌మెంటు మరియు అకౌంటింగునందు కనీసము 4 యేండ్ల అనుభవము. టెక్నికల్ మరియు ఎలెక్ట్రికల్ స్టోర్సునందు అనుభవం గమనార్హం.

(ఉ) టెక్నికల్ డెవలప్‌మెంటు ఎస్టాబ్లిష్‌మెంటు (వెహికల్స్), అహమ్మద్‌నగర్ వారికి:—

ఫోర్‌మెన్ - ఒకరు: (పెద్దల్ల కులము:/తెగలకు కేటాయింపబడినది) జీతము: రు. 450-25-575. అర్హతలు: ఆటోమొబైల్/మెకానికల్ ఇంజనీరింగ్‌నందు గుర్తింపబడిన డిగ్రీ లేక దానికి సమానమైన అర్హత మరియు గుర్తింపబడిన సంస్థలో 5 యేండ్ల ప్రత్యక్షానుభవము. పై అర్హతలు గలిగిన తగిన అభ్యర్థులు లభించకున్నయెడల లలో మొబైల్/మెకానికల్ ఇంజనీరింగునందు డిప్లొమా మరియు 8 యేండ్ల ప్రత్యక్షానుభవము గల అభ్యర్థులు రు. 370-20-450-25-500 స్కేలులో అసిస్టెంటు ఫోర్మెన్‌గా నియమింపబడుటకు అర్హులు గుర్తింపబడును.

(ఉ) క్లీనింగ్ ఇన్‌స్పెక్టర్ డిపో, పూణా పూర్ వారికి:

(i) ఛార్జిమెన్ I వ గ్రేడ్ - ఒకరు: (పెద్దల్ల తెగకు కేటాయింపబడినది) జీతము: రు. 335-15-485. అర్హతలు: (ఎ) టెక్స్‌టయిల్ టెక్నాలజీ/టెయిలరింగు నందు గుర్తింపబడిన డిప్లొమా లేక బి.ఎస్‌సి., లేక సైన్సుతో ఇంటర్మీడియెట్ మరియు గుర్తింపబడిన టెయిలరింగు ఇన్‌స్టిట్యూషన్ నుండి టెయిలరింగు సర్టిఫికేటు (బి) ఉడుపు తయారీ తనిఖీలయందు 5 యేండ్ల అనుభవము లేక ప్రఖ్యాత ఫ్యాక్టరీ లేక ఫరమునందు మూలవస్త్రపు ఉడుపులతయారులో అనుభవం.

(ii) ఎల్.డి.సి. - ఒకరు: (పెద్దల్ల తెగకు కేటాయింపబడినది) జీతము: రు. 110-3-131-4-155-ఇబి-4-175-5-180. అర్హతలు: మెట్రిక్ మరియు నిమిషమునకు 30 పదముల వేగంతో టైపింగ్ వేగము వుండవలెను.

(ఇ) చీఫ్ ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ టెక్స్‌టయిల్స్ అండ్ క్లాతింగ్, కాన్పూర్ వారికి:—

(i) ఫోర్మెన్ - ఒకరు: జీతము: రు 450-25-575. అర్హతలు: (ఎ) టెక్స్‌టయిల్స్ టెక్నాలజీలో డిగ్రీ, మరియు పేరుగల ఫ్యాక్టరీ లేక ఫరము నందు టెక్స్‌టయిల్స్ స్టోర్స్ తనిఖీ ఉత్పత్తియందు ప్రత్యక్షానుభవము వుండవలెను. (బి) లేక మెకానికల్ ఇంజనీరింగ్‌నందు డిగ్రీ మరియు పేరుగాంచిన ఫరము లేక ఫ్యాక్టరీయందు జనరల్ ఇంజనీరింగ్ స్టోర్స్‌నందు ఉత్పత్తి, తనిఖీ పనులందు ప్రత్యక్ష అనుభవము.

(ii) ఒక అసిస్టెంటు ఫోర్మెన్: జీతము రు.370-20-450-25-500 అర్హతలు: (ఎ) టెక్స్‌టయిల్ టెక్నాలజీలో డిగ్రీ/డిప్లొమా లేక టెక్స్‌టయిల్ కెమిస్ట్రీ మరియు పేరుగాంచిన ఫరము లేక ఫ్యాక్టరీయందు ఉత్పత్తి, తనిఖీ పనులందు ప్రత్యక్షానుభవము లేక (బి) బి ఎస్‌సి. టెక్ ఫార్మాక్యూటికల్) మరియు ఫార్మాక్యూటికల్స్ రంగంలో ఉత్పత్తి, తనిఖీ పనులందు ప్రత్యక్షానుభవము లేక (సి) మెకానికల్ ఇంజనీరింగులో డిగ్రీ/డిప్లొమా మరియు పేరుగల ఫ్యాక్టరీ లేక నౌకాశ్రయంలో ఇంజనీరింగు స్టోర్సు ఉత్పత్తి, తనిఖీలో ప్రత్యక్షానుభవము.

(iii) II వ ఛార్జిమెన్ - ఇద్దరు: జీతము: రు.250-10-290-15-380 అర్హతలు: టెక్స్‌టయిల్ టెక్నాలజీ/టెక్స్‌టయిల్ కెమిస్ట్రీ/టెక్స్‌టయిల్ మానుఫాక్చరింగ్/టెక్స్‌టయిల్, మరియు అప్లయిడ్ కెమిస్ట్రీ వీవింగ్ టెక్నాలజీ/అడ్వాన్సుడ్ వీవింగ్ కోర్సునందు డిగ్రీ లేక డిప్లొమా మరియు టెక్స్‌టయిల్ స్టోర్సు ఉత్పత్తి, తనిఖీలో ప్రత్యక్ష అనుభవము.

(iv) II వ గ్రేడ్ ఛార్జిమెన్ ఒకరు: జీతము: రు. 250-10-290-15-380. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్‌నందు డిగ్రీ/డిప్లొమా మరియు జనరల్ ఇంజనీరింగు స్టోర్స్‌నందల ఉత్పత్తి, తనిఖీ పనులందు ప్రత్యక్ష అనుభవము.

(v) సీనియర్ పైంటింగ్ అసిస్టెంటు - ఒకరు: జీతం: రు. 325-15-475-బి 20-575. అర్హతలు: ఎం. ఫార్మక్యూటికల్ లేక బి.ఎస్‌సి. (టెక్ ఫార్మాక్యూటికల్ మరియు మైక్రో బయాలజీ పనిలో 5 యేండ్ల అనుభవము, ముఖ్యముగా అంటీ బయాటిక్స్ పరీక్షించుటలో అనుభవము లేక మైక్రో బయాలజీలో ఎం.ఎస్‌సి., మరియు అంటీ బయాటిక్స్ పరీక్షించుటలో 2 యేండ్ల అనుభవము లేక డిగ్రీ లేక టెక్స్‌టయిల్ టెక్నాలజీలో దానికి సమానము.

ఎ (i) నుండి (iii) వరకు, (ii), డి (i), ఇ(i) ఎఫ్ ఉద్యోగములకు దరఖాస్తు చేయు అభ్యర్థుల 18-35 సం॥ల మధ్య వయస్సు కలిగివుండవలెను. బి, డి (ii), ఇ(ii), (iii) ఉద్యోగములకు దరఖాస్తు చేయు అభ్యర్థులు 18-25 సం॥ల మధ్య వయస్సు కలిగి వుండవలెను. షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు పైన్చు పరిమితి 5 యేండ్ల వరకు పొడిగింపబడును. జీతముతో కూడా కేంద్ర ప్రభుత్వోద్యోగులకు యిచ్చేట్లు అలవెన్సులు యివ్వబడును. తగుమైన అభ్యర్థులు లభింపకున్నయెడల రిజర్వు చేయబడిన ఉద్యోగములు రిజర్వు చేయబడనివిగా భావింపబడును. పనియందు తగుమైన అనుభవము, యితర విధములైన అర్హతలు వున్నయెడల అపాయింటింగు అధికార్లు, అభ్యర్థులకు విద్యార్హత నిబంధనలను తొలగింపవచ్చును. తగుమైన అర్హతలు గలవారికి పైన్చు ఉద్యోగములయందు నియమింపబడే అవకాశములు గలవు.

దరఖాస్తులందు అభ్యర్థులు తమ(1)పేరు అడ్రసు, (2) దరఖాస్తు చేసిన ఉద్యోగము (3)పుట్టినతేదీ,స్థలము (4)జాతి (5)లోగడ యేదైన ఉద్యోగములు చేసియుండిన/చేస్తూన్న ఆ వివరములు అధికార్ల పేర్లు, ఉద్యోగకాలము, జీతము, అలవెన్సులు (6) శిక్షణ, అనుభవం, (7) విద్యార్హతలు (8) షెడ్యూల్డుకులములు/తెగలకు చెందినవారైనయెడల టెస్టిమోనియల్స్, మరియు సర్టిఫికేట్లకు నకళ్ళు మొదలైన వాటిలో 1963 మే నెల 6 వ తేదీకి మించకుండా పంపవలెను.

(1) ది చీఫ్ ఇన్‌స్పెక్టరు, ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ ఇన్‌స్ట్రుమెంట్సు, డేరాడూన్‌వారికి (ఎ) ఉద్యోగములకు (2) ది చీఫ్ ఇన్‌స్పెక్టర్, చీఫ్ ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ ఎలెక్ట్రికల్స్, (ఓ) హెబ్బాల్-బెంగుళూరువారికి, (బి) ఉద్యోగములకు (3) ది చీఫ్ సూపరింటెండెంటు ఆఫ్ డెవలప్‌మెంటు, టెక్నికల్ డెవలప్‌మెంటు ఎస్టాబ్లిష్‌మెంటు (వెహికల్స్) అహమ్మద్‌నగర్ వారికి (సి) ఉద్యోగములకు (4) ది ఆఫీసర్-ఇన్-చార్జి క్లాతింగ్ ఇన్‌స్పెక్షన్ డిపో, పహాజ్ పూరువారికి (డి) ఉద్యోగములకు (5) ది చీఫ్ ఇన్‌స్పెక్టర్ చీఫ్ ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ టెక్స్‌టయిల్స్ అండ్ క్లాతింగ్ పెస్టుబాక్సు నెం. 294, కాన్పూరువారికి (ఇ) ఉద్యోగములకు (6) ది ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ జనరల్ స్టోర్సు, వెస్ట్ బండియార్, అహమదాబాద్ హౌస్, విఠల్‌రోడ్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1వారికి (ఎఫ్) ఉద్యోగములకు, దరఖాస్తులు పంపుకొనవలెను. (ఎ) (1) నుండి (3) వరకు, (సి) (డి)(1)ఇ(1) మరియు (ఎఫ్) ఉద్యోగములకు దరఖాస్తు చేసే అభ్యర్థులకు (సాధారణ) రెండవ తరగతికి పరిమితమగుటట్లు ఇన్‌టర్వ్యూ స్థలమునకు, తన నివాస స్థలములకు రాకపోకలు చేయుటకు సింగిల్ చార్జి యివ్వబడును. తగ్గింపు రేట్లు టికెట్లు ప్రయాణ కాలమున రైల్వే రూల్సు ప్రకారం అమలులో నున్న ఆ వసతులు ఉపయోగించుకొనవలెను. ఉద్యోగములలో చేరుటకు ప్రయాణపు ఖర్చులు ఇవ్వబడవు. (బి), (డి) (ii), ఇ(ii), (iii) ఉద్యోగములకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు పిలవబడినప్పుడు గాని, సెలెక్ట్ అయినచో ఉద్యోగములో చేరుటకు గాని, తమ స్వంత ఖర్చులు పెట్టుకొనవలెను అయినా ఈ ఉద్యోగములకు చెందిన షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు మాత్రము ఇంటర్వ్యూకు పిలవబడినప్పుడు, తమ నివాసమునకు దగ్గర నుండి రైల్వే స్టేషనుండి గాని లేక వారు నిజంగా ప్రయాణం ప్రారంభించిన స్టేషన్ నుండిగాని, ఇంటర్వ్యూ స్థలమునకు విడి దగ్గరగా నుండిన ఆ స్టేషను నుండి — రైలులో ద ప్రయాణము చేసిన దూరము ఒక్కొక్కనైపున యాభై మైళ్ళకు మించినయెడల — III వ తరగతి పాసింజరు చార్జీలు ఇవ్వబడును. సీట్లు రిజర్వేషన్ చేసికొనుటకు/నిర్దిష్ట బర్తులు రైలులో రిజర్వు చేసికొనుటకు అభ్యర్థుల చేయు ఖర్చులు మాత్రము వివ్వబడవు. స్థానిక ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి/డి.జి.ఇ. & టి. వార్తచేసిపార్సుచేయబడిన అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును. DA 1(50)/63

పాకెట్ రేడియో
రూ. 28/-
మాత్రమే. వివరాలకు నేడే వ్రాయండి.
VERMA CO., (A. P. M.)
177, Matia Mahal, Delhi-6.

కనబడుటలేదు

పేరు శ్రీధరుడు S/O నారాయణన్, టి స్టాల్, పాన్పేరి ఆర్ ఎస్. వయస్సు 14. తేదీ 10-1-63 నుండి కనబడుటలేదు. అందము గా యుండును. ఎత్తు 3½ వెవులకు ఎ అని రాళ్ల నక్షత్రాలు ధరించి యుండును. తెల్లని గీతలతో ఊదారంగు పర్టును, గట్టి నీలి రంగు నిజారుధరించి యుండును. వివరములు తెలుపువారికి రు. 25/- బహుమాన మివ్వబడును. నారాయణన్. టి స్టాల్ రైల్వే స్టేషన్, పాన్పేరి. దక్షిణ రైల్వే.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

తెలంగాణా ప్రాంతమందలిదిగువతెల్పినఉద్యోగాలకు అభ్యర్థుల స్వదస్తూరిలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

1 డ్రైవర్లు:

జీతం స్కేలు రు. 80-3-110 మరియు పరతులకు లోనైన అలవెన్సులు ఇవ్వబడును వెలకు అలవెన్సులతో గూడ రాగల మొత్తము జీతము: రు. 105/-. ఎన్ను కొబడిన అభ్యర్థులు కార్పొరేషన్‌వారిచే జరుపబడు శిక్షణలోనికి దానికి చివర ఉపపరీక్షలోప్యాసుకావలెను. శిక్షణలందు ఎట్టి జీతము, అలవెన్సులుగాని ఇవ్వబడవు. శిక్షణకు ముందు సెక్యూరిటీ డిపాజిట్టు క్రింద రు. 100/- లోపము వెల్లించవలెను. అభ్యర్థులందరు ప్రవేశపరీక్షకు తమ స్వంత ఖర్చులపై హాజరు కావలెను. దీనికైన లేదీ, స్థలము తర్వాత తెలుపబడును.

అర్హతలు: (ఎ) హెచ్. ఎస్. సి., హెచ్. ఎస్. ఎల్. సి., ఎస్. ఎస్. ఎల్. సి. లేక మెట్రిక్యులేషన్ ప్యాసుకావలెను.

(బి) తేది 1-7-63 నకు, 21 సం॥లకు తక్కువగాకయు 35 సం॥ మించక యుండవలెను.

II వ్రైవర్లు (ii గ్రేడు): జీతం స్కేలు: రు. 100-3-124-5.50-129.50-3-132.50. మరియు అమలులో నున్న అలవెన్సు లివ్వబడును. అలవెన్సులతోగూడ నెలకు రాగల కనీసజీతము రు. 125/-

అర్హతలు: (ఎ) తెలుగు, ఉర్దూ, హిందీ, లేక ఇంగ్లీషునందు చదువను, కొద్దిగ వ్రాయను తెలిసియుండవలెను.

(బి) హెవ్వీ ట్రాన్స్‌పోర్టు బండ్లను నడుపుటకు కనీసము 3 సం॥ లక్కువగాని క్లియర్ డ్రైవింగ్ లైసెన్సు ఉండవలెను.

(సి) 5'-4" ఎత్తునకు తగ్గి యుండరాదు.

(డి) తేది 1-7-63 నకు 18 సం॥ తక్కువగాకయు 35 సం॥ మించకయుండవలెను.

జనరల్ (అన్ని ఉద్యోగములకు సంబంధించినవి)

(ఎ) తెలంగాణాప్రాంతవాసులు, షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు తెగలు మరియు వెనుకబడిన తరగతికి చెందిన కండక్టర్లకు గరిష్ట వయోపరిమితిపై న 6 సం॥ సడలింపు చూపబడును. షెడ్యూల్డు కులము షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన డ్రైవర్లకు గరిష్ట వయోపరిమితి పై 5 సం॥లు సడలింపు చూపబడును. షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తెగలవారికి మొత్తం ఖాళీలలో 17%ను, వెనుకబడిన తరగతివారికి 38% ఖాళీలను రిజర్వు చేయబడును. (బి) ఇదివరకే ఉద్యోగములలోనున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను తమ శాఖాధికారులద్వారా పంపవలెను.

(సి) ఈ శాఖలో ఇంతకుపూర్వము పని చేసి, తీసివేయబడిన అభ్యర్థులు మరల దరఖాస్తు చేయరాదు.

వయస్సు, విద్యార్హతలు, పాఠశాలలోని అదన విద్యావ్యాసంగ అర్హతలు, పూర్వానుభవం వగైరాలతో కోరబడినచో దాకుమెంటరీసాక్ష్యములతో (సర్టిఫైడ్ కాపీలుమాత్రమే) కండక్టరు ఉద్యోగముల అభ్యర్థులుమాత్రం ఇటీవల తీసిన బస్ట్‌పైజు ఫోటోపై సంతకముచేసి, సిటీ ప్రాంతమందలి అభ్యర్థులు డివిజనలు కంట్రోలరు, సెంట్రల్ డివిజను, సిటీబస్ స్టేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, గౌలిగూడ, హైదరాబాదు వారికిని, తెలంగాణా ప్రాంతము జిల్లాలోని వారు, డివిజనలు కంట్రోలర్, తెలంగాణా డివిజన్, ఎ. పి. ఎస్. ఆర్.టి.సి, ముషీరాబాదు, హైదరాబాదు-20 వారికిని తేది 30-6-63 లోకి మించకుండా పంపవలెను.

డివిజనల్ కంట్రోలర్, (తెలంగాణా)
ఆఫీసు ఆఫ్ ది డివిజనల్ కంట్రోలర్ (టి)
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, ముషీరాబాదు, హైదరాబాదు

హోం శాఖలో అదనపు సిబ్బంది

305 మంది అనవసరపు టుద్యోగులున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 దేశీయాంగ శాఖలో 305 మంది అదనపు ఉద్యోగులు అనవసరాలకు మించి వున్నట్లు నేడు ప్రకటించబడింది

ఇందులో 4 గురు ఉప కార్యదర్శులు, 6 గురు అండర్ సెక్రటరీలు, 4 గురు సెక్షన్ ఉద్యోగులు కూడా వున్నారు

సామాన్యపు ఉద్యోగులలో అనవసరపు వారి సంఖ్య ఈ విధంగా వుంది: అసిస్టెంటులు—47; అప్పర్ డివిజన్ గుమాస్తాలు—30; లోవర్ డివిజన్ గుమాస్తాలు—110; దఫ్తరీలు 35; పూనులు—69.

పొదుపు సంఘం సూచనల మేరకు పరిశీలన జరిపి, దేశీయాంగశాఖ వారు ఈ అనవసరపు టుద్యోగుల సంఖ్యను ప్రకటించారు

బడ్జెటు పద్దుల గూడా పరిశీలించి, తమ శాఖ క్రింద వ్యయంలో 398 లక్షల 95 వేలు దుబారా అవుతున్నట్లు తెల్పి, అంత మేరకు ఖర్చులు తగ్గించుకుంటున్నట్లు గూడా ప్రకటించారు.

కావలెను

ఉరవకొండ పంచాయతి ఆఫీసునందు ఓవరు సీయరు- కం- బిల్లింగు ఎసిస్టెంటు గ్రేడు-II నందు- పాతజీతము రు. 70-3-150 (కాబోవు జీతము రు. 110-4-130-5-150-7½-180) మరియు అవలున్నందున్న కరవుబత్తెముతోసహా ఖాయముగా పనిచేయుటకు ఈ క్రింద తెలిపిన అర్హతలు కలిగినవారి నుండి 30-4-1963 తేదీ వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు :—

1. జి. ఓ. నెం॥ 839, యల్.పి.తారీఖు 10-4-53 మరియు

2. జి. ఓ. నెం॥ 181, యల్.పి.తారీఖు 9-2-54.

3. యల్. సి. యి., గిండీ ఇంజనీరింగు యొక్క అప్పరు సబార్డినేటు డిప్లొమా లేక సైవాటికి సమాన అర్హతకలిగియుండవలెను.

ఉరవకొండ
అనంతపూరుజి.
11-4-63
} యం.సి. నరసింహులు, ప్రెసిడెంటు మరియు ఎగ్జిక్యూటివ్ అథారిటీ.

క్రీడ మార్కు హెచ్చరిక నోటీసు

ఇందుకు సంబంధించిన వారందరికి యీ ప్రకటన ద్వారా తెలియపరుచునదేమనగా: పైన పేర్కొనబడిన శ్రీ గణపతి దేవుని చిహ్నము గల క్రీడ్ మార్కు, అత్త ఇండియా వద్దతిన 1958 క్రీడ్ అండ్ మర్చెండైజ్ మార్కు చట్టము క్రింద 202541 నెంబరుగా నమోదుకు 1959 క్రీడ్ మార్కు రూల్సు, షెడ్యూలు IV క్లాసు నెం. 30 క్రింద — యీ క్రింది అడ్రసు గల మాక్ యింటు పేరున:

మెస్సర్స్ షా కేసరిమల్ పుక్‌రాజ్ అండ్ కంపెనీ, కోడూరు (ఆంధ్రప్రదేశ్)

రిజిస్టరు కాబడి యున్నదనియు,

ఈ రిజిస్ట్రేషన్ సంపూర్ణమైనదనియు, షరతులు, హద్దులు, లేనిపక్షదనియు, పై క్రీడ్ మార్కు నను పనుపుకు ఇతరులు వాడినను, లేక దానిని పోలిన మరే విధమయిన మార్కునైనను యిండియా యానియన్‌లో యే ప్రాంతమందు వాడినను, మా కయుట కు యీ క్రీడ్ మార్కుకు గల చట్టబద్ధమైన సంపూర్ణ ప్రత్యేక హక్కులను 1958 క్రీడ్ & మర్చెండైజ్ మార్కు చట్టము, సెక్షన్ 29 ప్రకారము భంగము కలిగించిన వారగుదురనియు, కాబట్టి అట్లు వాడినవారిపై చట్ట ప్రకారము తగువిధముగా చర్యతీసికొనబడునని తెలియపర్చడమైనది.

కామత్ అండ్ కామత్
(క్రీడ్ మార్క్ & పేటెంట్ అటార్నీస్,
బాంబే మ్యూచువల్ అనెక్సీ,
323, లింగి చెట్టి వీధి, మద్రాసు-1.

తూర్పు, ఆగ్నేయ రైల్వేలు

రిజర్వేషన్ తేదీ మార్పుచేసికొను

రూట్లు మార్పుదల విషయమై

ఇదివరకే చేసికొనియున్న రిజర్వేషన్ తేదీయు, బండియు, మారు కొనదలచిన యెడల ప్రయాణముచేయుటకు రిజర్వేషన్ చేసికొనియున్న బండి బయలుదేరు కాలమునకు 48 గంటలు ముందుగా తూర్పు రైల్వే రూల్సు 115 పేజి, రూలు 34 iii నందలి పరిధుల ప్రకారమున్ను, 1963 ఏప్రిల్‌లో జారీచేసిన ఆగ్నేయ రైల్వే ఇంగ్లీషు షెడ్యూలు పేజి 67 నందలి 2వ రూలు నోటీసు (A)లో వివరించిన నిబంధనల ప్రకారమున్ను చేసికొనవచ్చును.

తూర్పు రైల్వేమీది, హౌరా, సీల్దా, మరియు కలకత్తాలోని సిటీ బుకింగుఆఫీసులందు, షాల్కియా బుకింగు ఆఫీసులందు ముందుగా జారీచేయబడిన రిజర్వేషన్ టిక్కెట్టుమీది ప్రయాణపు తేదీలు మార్పుచేయుటకు, చీఫ్ సూపర్‌వైజర్, (రిజర్వేషన్), ఆగ్నేయ రైల్వే, ఫేర్మీస్టర్స్, కలకత్తావారే చేయవలెను. మరియు ఆగ్నేయ రైల్వేమీద హౌరా, మరియు కలకత్తాలోని సిటీ బుకింగు ఆఫీసుల్వారా చేయబడిన రిజర్వేషనులయొక్క ప్రయాణపు తేదీ మార్చుటకు అసిస్టెంటు కమర్షియల్ సూపరింటెండెంటు, ఎన్‌క్వైరీ మన్యువల్ బుకింగ్ ఆఫీసు, కలకత్తా వారిచేతనే మార్చుచేయవలెను. ఇతర స్టేషనులనుండి జారీచేయబడిన టిక్కెట్టుమీద తేదీలు అయా స్టేషనుమాస్టర్లచే మార్చబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, తూర్పు రైల్వే. | **చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, ఆగ్నేయ రైల్వే.**

క్రీడలు

పాలకొల్లు జట్టుకు చిన్నా మెమోరియల్ కప్

కాస్మో పాలిటన్‌కు ద్వితీయ స్థానం : ఇంటర్‌క్లబ్ టెన్నిస్ టూర్నమెంట్

బందరు, ఏప్రిల్ 15: ఈ నెల 12 నుంచి యిక్కడ జరుగుతున్న ఇంటర్ క్లబ్ టెన్నిస్ టూర్నమెంటులో నిన్న పాలకొల్లు క్లబ్ జట్టు, కాస్మోపాలిటన్ క్లబ్బును నాలుగు సెట్లుతో ఓడించి చిన్నా మెమోరియల్ ఛాలెంజి కప్పును గెల్చుకున్నారు.

పాలకొల్లు జట్టుకు వై. రామచంద్రరావు నాయకత్వం వహించారు.

ద్వితీయ లు గా వచ్చిన కాస్మోపాలిటన్ జట్టుకు డా॥ యం. నాగేశ్వరరావు మెమోరియల్ కప్పు లభించింది.

నిన్న సాయంత్రం జరిగిన బహుమతి ప్రదానసభకు స్థానిక న్యాయవాది ప్రముఖులు శ్రీ తాండంకి కృష్ణారావు అధ్యక్షత వహించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. రామకృష్ణచెట్టి బహుమతులు పంచిపెట్టారు.

ప్రముఖ టెన్నిస్ ఆటగాడు పి. యల్. నారాయణ కృష్ణా క్లబ్‌వద్ద ఏర్పాటు చేసిన యీ టూర్నమెంటుకు శ్రీ వై. సీతారామస్వామి ప్రారంభోత్సవం జరిపారు.

మొత్తం అయిదు పోటీలలో పాలకొల్లు జట్టు 4, కాస్మోపాలిటన్ క్లబ్‌జట్టు 2, పోలీసు క్లబ్‌జట్టు 1 గేములు గెలువగా కృష్ణాక్లబ్ ఒక్కటిగూడా నెగ్గలేదు.

రాష్ట్రప్రభుత్వ పాలన

శ్రీ సంజీవయ్యకు మంచెన వెంకట్రాజు ఫిర్యాదు

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేఖరి)

పెంటపాడు, ఏప్రిల్ 16: రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వం తీరని అన్యాయాలను చేస్తున్నదనీ, ఈ విషయంలో వెంటనే జోక్యం చేసికొని సరిదిద్దవలసిందనీ రాష్ట్రకాంగ్రెస్ పూర్వ కార్యదర్శి శ్రీ మంతెన వెంకట్రాజు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను కోరారు.

ఇచ్చట ఈ 14 న జరిగిన శ్రీ సంజీవయ్య సన్మానసభకు అధ్యక్షతవహించిన వారు, అయన యిలా అన్నారు. రాష్ట్రంలో ప్రజల పాలనకారంతో పనిచేసే ప్రభుత్వంలేదు. దీనిని కాంగ్రెస్ అధ్యక్షుడు సరిచేయాలి. లేకపోతే ఏటా? మన్నులు చెల్లిస్తున్నాం. బలవంతంగా పనులు చేస్తున్నారు. పోనీ, ఈ శిస్తు ఇక్కడ ఖర్చుపెడుతున్నారా? ఎక్కడికి పోతోందో తెలియడంలేదు. గోదావరి డెల్టా రైతులు పోలీసా వరికోట్లరూపాయల పన్ను చెల్లిస్తున్నారు. భూమిపై శిస్తు రేటు పెంచారు; కేసులు చేస్తున్నారు. గోదావరిపై బ్యారేజి కట్టమని శ్రీ కళా వెంకట్రావుగారి నుంచి 15 ఏళ్లుగా దెబ్బలుతింటోటి దిక్కులేదు. నేడు కాంగ్రెస్ కులతత్వాలతో మారిపోయింది; పేట్లుఇచ్చి కూర్చోబెడుతున్న వారిపై విశ్వాసంలేదు. ఇంతా చేసివచ్చేది? దీనినంతటినీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య సరిదిద్దాలి."

రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖమంత్రి శ్రీ రఘురామయ్య మాట్లాడుతూ అన్యాయాలు జరుగుతూంటే కంకణంకట్టుకుని యీ అక్రమాలను ఏడుర్కొంటూ ప్రజలమంచి చెడ్డలను ఎందుకాలోచించదని ప్రశ్నించారు. నేడు చైనాతోటు, దేశంలో మనతోపాటే ఉండి మన సంస్కృతిని నాశనంచేయాలని చూసే పంచమాంగాలన్ని ఎదుర్కోవాలని ఆయన హెచ్చరించారు.

సెమీ ఫైనల్‌లో పంజాబ్ పోలీస్

బొంబాయి గోల్డ్‌కప్ హాకి

బొంబాయి, ఏప్రిల్ 15: ఈ సాయంత్రము యిక్కడ జరిగిన బొంబాయి గోల్డ్‌కప్ హాకి టోర్నమెంటులో పంజాబ్ పోలీస్‌జట్టు 1-0 గోలుతో ఈశాన్యరైల్వే (గోరఖ్‌పూర్) జట్టును ఓడించి సెమీఫైనల్‌లో ప్రవేశించారు.

ద్వితీయార్థంలో లభించిన పెనాల్టీ కిక్‌ను పోలీస్‌జట్టు సెంటర్ ఫార్వర్డ్ దర్శన్‌సింగ్, గోలుగా మార్చారు.

భూమిసిస్తు హెచ్చింపులో అవకతవకలు

తొలగిస్తామని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి హామీ

(స్వకీయ విలేఖరి)

రాజోలు, ఏప్రిల్ 13: భూమిశిస్తు హెచ్చింపులోని అవకతవకలు తొలగించబడుతవని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట రామచంద్రారెడ్డి నిన్న యిక్కడ హామీ యిచ్చారు.

తమకు నమ్మించబడిన సన్మానపత్రానికి సమాధానమిస్తూ భూమిశిస్తు తగ్గించబడుతుందని గాని, లేక విధానమే మార్చబడుతుందని గాని ఆశించవద్దని మంత్రి రామచంద్రారెడ్డి అన్నారు. భూమిశిస్తు హెచ్చింపువల్ల ఎక్కువగా కష్టపడేవారి విషయం ప్రభుత్వం పానుభూతితో పరిశీలిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి అధ్యక్షతవహించారు. శ్రీ మంతెన సుబ్బరాజు మాట్లాడుతూ దేశభక్తి నిరతితో అదనపు పన్నుల భారాన్ని భరించి ప్రభుత్వంతో సహకరించవలసిన ఉద్బోధించారు. రాజోలు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వేదునూరి గౌరీపతిరావు, శ్రీ నయనాల గణేశ్వరరావు మంత్రికి స్వాగత పత్రాలు సమర్పించారు. తాలూకా రైతుల పక్షాన శ్రీ సున్నా నారాయణరావు, భూమిశిస్తు హెచ్చింపుకుగాను చేసిన భూముల వర్గీకరణలోగల అవకతవకలను తెల్పుతూ విజ్ఞాపన పత

భారత్‌లోకంటె రష్యాలో పన్నులు తక్కువ

వ్యాపారరంగానికి సోవియట్ తోడ్పాటు: మాస్కో ఆర్థికశాస్త్రజ్ఞుల వివరణ

మదరాస్, ఏప్రిల్ 15: రష్యాలో పరిశ్రమ లన్నీ ప్రభుత్వరంగంలోనే ఉన్నందువల్ల ప్రభుత్వం తన పరిశ్రమలమీద పన్ను విధించే అవకాశంలేదనీ, అట్లావిధిస్తే తనమీద తానే పన్ను వేసుకున్నట్లు అవుతుందనీ, సోవియట్ విజ్ఞానశాస్త్రాలపరిషత్ తాలూకు ఆసియా విభాగానికి చెందిన ఆచార్య ఏ. ఐ. బిచెరోవ్ గురువారంసాయంత్రం దక్షిణ భారత వాణిజ్య మండలి ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ విశదం చేశారు.

ఒక వ్యక్తి అర్జించే నెలజీతంమీద సోవియట్ ప్రభుత్వం పన్నువేస్తున్నప్పటికీ భారతదేశంలో విధిస్తున్నదానికంటె అది చాలా తక్కువనీ మరో 15 సంవత్సరాల్లో జీతాలమీద పన్ను అసలు ఉండదనీ ఆయన చెప్పారు

ఇంకో రష్యన్ ఆర్థిక శాస్త్రజ్ఞుడు ఆచార్య ఏ. యల్. లెక్‌కోవ్‌స్కీ మాట్లాడుతూ రష్యాలో వ్యక్తిగత ఆదాయాలమీద విధింపబడుతున్న పన్ను క్రమంగా తగ్గుతున్నదనీ మూడు సంవత్సరాలక్రిందట తాను చెప్పించినదానికంటె ఇప్పుడు తక్కువ పన్ను తీస్తున్నామనీ ఆయన తెలిపారు. సమాజంలోని క్రిందిస్థాయి ప్రజలకు పన్నుభారం ఉండదన్నారు.

తమ భారతపర్యటనలో ఈ సోవియట్ ఆర్థికశాస్త్రవేత్తలు ఉభయులు నిన్న మదరాస్ వచ్చినప్పుడు దక్షిణ భారత వాణిజ్య మండలి వారిని కలవకపోవటానికి, ఎస్‌ప్లనేడ్ లోని ఇండియన్ ఛేంబర్ భవనంలో నిన్న సాయంత్రం విందు చేసింది. మండలి సభ్యులు పత్రికా ప్రతినిధులు ఈ విందుకు హాజరైనారు.

దక్షిణభారత వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ యం. సి. టి. మత్తయ్య, ముఖ్య అతిథులకు, సభికులకు స్వాగతంచెబుతూ, భారత పారిశ్రామిక అభివృద్ధికి సోవియట్ యూనియన్ చేస్తున్న సన్నిహిత సహాయ సహకారాలను ప్రస్తావించారు. ఈ ఉభయదేశాల సహకారం మందుమందు మరింత వృద్ధి చెందగలదని ఆశిస్తున్నానన్నారు.

పరిశ్రమల స్థాపనవిషయంలో భారత వ్యాపారరంగం, సోవియట్ పారిశ్రామిక వ్యవస్థ కుదుర్చుకున్న సహకారం అసాధ్యమేమీకాదని సోవియట్ ఆర్థిక శాస్త్రజ్ఞులు యిద్దరూ స్పష్టంచేశారు.

భారతదేశంలో రష్యన్‌సహాయం యింతవరకు ఒక్క ప్రభుత్వరంగానికే పరిమితమై ఉండటానికి కారణమేమిటని ప్రశ్నించగా తాము రాజకీయవాదులము కామనీ, అయినా యిక్కడి పారిశ్రామికవేత్తలతో సహకరించి పనిచేయటం సోవియట్ యూనియన్‌కు సాధ్యమనే తాము భావిస్తున్నామనీ ఆచార్య లెక్‌కోవ్‌స్కీ తెలియజేశారు.

'పరిశోధన బద్ధమైన ఆర్థికాభివృద్ధికి లోటుదారిద్ర్య వ్యవధానం ఒక పద్ధతి'అని ఆయన పేర్కొన్నారు.

సోవియట్ యూనియన్‌లోని ఆసియా కేంద్రంవద్ద ముఖ్యంగా భారతదేశాన్నిగురించే ఎక్కువ పరిశోధన జరుగుతున్నదని ఆచార్య బిచెరోవ్ చెప్పారు. 80 మంది సైనికులకు శాస్త్రజ్ఞులు చరిత్ర, సంస్కృతి, ఆర్థికవిషయాలు మొదలైన అనేక సమస్యలపై పరిశోధన కొనసాగిస్తున్నారన్నారు.

ఆచార్య లెక్‌కోవ్‌స్కీ భారతచరిత్ర, ఆర్థిక విషయాలపై 30 గ్రంథాలవరకు రచించిఉన్నారు.

ఆచార్య బిచెరోవ్ వ్యాపారము, పరిశ్రమలు మొదలైన అంశాలనుగురించి 20 పరిశోధక వ్యాసాలు రచించారు.

తాము యిటీవల ఆంధ్రప్రదేశ్ దర్శించి నప్పుడు హైదరాబాదులో పారిశ్రామిక ప్రముఖులను కొందరిని కలుసుకున్నామని ఆచార్య బిచెరోవ్ తెలియజేశారు.

ప్రొఫెసర్ నారాయణస్వామి వందనసమర్పణతో గోష్ఠి పరిసమాప్తమైంది.

3 వ ప్రణాళికలో సిమెంటు అవసరాలు

ప్రభుత్వం పునఃపరిశీలన చేస్తున్నట్టు సేఠీ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: తృతీయ ప్రణాళికలో దేశంలోని సిమెంటు అవసరాలను ప్రభుత్వం మళ్ళా అంచనావేస్తున్నదని ఉక్కు, భారీ పరిశ్రమల సహాయమంత్రి, ప్రకాష్‌చంద్రసేఠీ మొన్న లోక్‌సభలో వెల్లడించారు.

తమ మంత్రిత్వశాఖ పద్దులపై చర్చ జరుగుతున్నప్పుడు హోయం కల్పించుకుని వారు తృతీయ ప్రణాళికకు 1 కోటి 52 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తి లక్ష్యాన్ని వేసుకున్నారని కాని అవసరాలు ఇంతకుమించి వుండవచ్చు ననుకుంటున్నారని ఇప్పటికి 1 కోటి 32 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించటం జరిగిందని తెల్పారు.

ఉక్కు ఉత్పత్తి పెరిగిందని వారు తెల్పారు. పిట్టలు ఉక్కు ఉత్పత్తి నింకా పెంచాలని కోరారు. బోకారో ఉక్కుఫ్యాక్టరీ స్థాపనలో జరుగనున్న ఆలస్యాన్ని వారు సమర్థించారు. ఈ ఫ్యాక్టరీ విషయంలో అమెరికన్లు ప్రతిపాదించిన షరతులు 'అవమానకరం'గా ఉన్నాయని డా. మిశ్రా (క) కోరారు.

దండాదిన ఉక్కుఫ్యాక్టరీని స్థాపించటానికి సత్వర చర్యలు తీసుకోవాలని శ్రీ ఆర్. ఆర్. మొరార్కా (కాం) కోరారు.

ప్రభుత్వ ఉక్కుఫ్యాక్టరీల నిర్వహణను గురించి పరిశీలించటానికి పార్లమెంటరీకమిటీని నెలకొల్పాలని శ్రీ ఎం. ఎల్. బల్కివాల్ (కాం) విన్నవించా. ఉక్కులో స్వయంసమృద్ధిని సాధించటానికి సత్వర చర్యలు తీసుకోవాలని శ్రీ రాజేంద్రప్రసాద్ బాబూ (పి. ఎస్. పి.) కోరారు. బళ్ళారిజిల్లాలో దుక్కిణము, ఉక్కుకర్మాగారాన్ని స్థాపించాలని శ్రీ సుబ్రమణ్యం (కాం) కోరారు.

తృతీయప్రణాళికలో విద్యుచ్ఛక్తి క్రింద రాష్ట్రంలో కేటాయింపు

రు 98 కోట్లకు హెచ్చించాలని భారత పబ్లిక్ అడ్మినిస్ట్రేషన గోష్ఠి సిఫార్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15: ఆంధ్రప్రదేశ్ తృతీయప్రణాళికలో విద్యుచ్ఛక్తికింద కేటాయింపును రు 68 కోట్ల నుంచి రు 98 కోట్లకు హెచ్చించాలని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ భారతీయ సంస్థ హైదరాబాద్ ప్రాంత శాఖ నిర్వహించిన సదస్సు సిఫార్సు చేశారు.

'జాతీయ రక్షణకు పారిశ్రామిక సమీకరణలో ప్రభుత్వపాత్ర'పై రెండు రోజులుగా జరుగుతున్న గోష్ఠి నిన్న ముగిసింది. ప్రత్యేక ప్రధాన ఇంజనీరు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్ వాయకత్వమున 'విద్యుత్, నీరు, భూమి'కి సంబంధించిన బృందము తయారుచేసిన నివేదికను ఆమోదించి, తమ సిఫారులను ఆమోదించారు.

ఈ బృందము తమ నివేదిక ఇంకా ఇలా చెప్పిరు: "తృతీయ ప్రణాళికలో 400 మెగావాట్లు విద్యుత్‌ను వుత్పత్తి చేయాలనుకుంటే ప్రస్తుతము రాష్ట్రంలో 213 మెగావాట్ల విద్యుత్ మాత్రము తయారు అవుతోంది. గత ఎనిమిది సంవత్సరాలనుండి వుత్పాదనశక్తి అధికము గావడములేదు. తృతీయ ప్రణాళికాంతమునకు 500 మెగావాట్ల విద్యుత్ అవసరమవుతుంది. ఇందుకు కనీసము 591 మెగావాట్లకు పథకాలు వేసుకోవలసివుంది. తృతీయ ప్రణాళికలో విద్యుత్ క్రింద కేటాయింపును మరో 30 కోట్లు అయినా పెంచనిదే ఈకనీస లక్ష్యముకూడా నెరవేరటము కష్టమౌతుంది. తగినంత విద్యుచ్ఛక్తిని సరఫరాచేస్తేనే రక్షణ పరిశ్రమలలో కొన్ని ఇక్కడ ఏర్పడే అవకాశము వుంది. అందువలన వెంటనే రు 1.70కోట్లు ఖర్చు అయ్యే మరో రెండు వది మెగావాట్ల గ్యాస్ టర్బోసెట్లను సంపాదించుటకు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది.

మన రాష్ట్రంలోని కొరత భర్తీచేసే నిమిత్తము ఇరుగుపొరుగు రాష్ట్రాల నుండికూడా సహాయంపొందాలి. మనకు మిగులు వున్నప్పుడు మద్రాసుకు సరఫరాచేశాము. ఇప్పుడు వారు 10 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని వెంటనే మనకు సరఫరాచేయడము సబబుగా వుంటుంది. రాబోయే పరిశ్రమలు, ఇంకా ఇతర అవసరాలను దృష్టిలోవుంచుకొని సంవత్సరము కావలసిన విద్యుత్ అవసరాలను అంచనా వేయాలి. అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు విద్యుత్ ప్రధానమై నందున ప్రణాళికాంచనలో దానికి ప్రముఖస్థానమివ్వాలి.

మూడు సంవత్సరాలైనా ముందుగా కార్యక్రమాలు తయారుగాకపోతే సకాలమునకు లక్ష్యము చెరవేరదు. నాల్గవప్రణాళిక ఆరంభంలో విద్యుత్ కొరత వెంటనే తీరాలంటే కొత్తగూడెం థర్మల్ కేంద్రానికి బోడించే నిమిత్తము మరో రెండు 60 మెగావాట్ల టర్బయిన్‌కు ఆర్డరు ఇవ్వాలి.

అదీగాక ఈ రాష్ట్రములో విద్యుత్‌సమ్మము ఎక్కువగా 26% వరకు వుంటున్నది. దీనినితగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. విద్యుత్ కొరతను తగ్గించుటకు కేంద్రపథకం అయిన నెవెలీ ప్రాజెక్టునుండి కొంత వాటా ఇవ్వాలి. తగిన సాధనసంపత్తి సమకూర్చకపోవడము కేంద్ర జలవిద్యుత్‌మండలిలో జరిగే ఆలస్యాలు విద్యుచ్ఛక్తి సంబంధించిన ఇబ్బందులకు ముఖ్య కారణములుగా వుంటున్నాయి. కనీసము ఆత్యవసరపరిస్థితి ఏర్పడిన ఈ తరుణంలోనైనా తగినంత ధనము కేటాయించి, ఆలస్యము జరుగకుండా చూడటం అవసరము. కేంద్ర జలవిద్యుత్‌మండలి ప్రాజెక్టును ఆమోదించిన వెంటనే విదేశీద్రవ్యము సమకూర్చి, ఈ ద్రవ్య వినియోగానికి కాలపరిమితి పెట్టకూడదు.

నీటి సరఫరాకు సంబంధించి మంజీరా ముదటదశద్వారా హైదరాబాద్ నీటి అవసరాలు తీరవని అందువలన వెంటనే రెండవదశను అమలుజరపడం అవసరమని గోష్ఠిలో ఏర్పడిన పరిశీలనబృందం అభిప్రాయపడ్డారు.

కంపెనీల నిమిత్తం భూమిని స్వాధీనం చేసుకోవడము 1962 సంవత్సరపు చట్టము ద్వారా కష్టంగావుందని కూడా భావించారు. పరిశ్రమకోసం స్థలాభివృద్ధికి కోటిరూపాయలు నిధిని ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ మొత్తంలో 20 జిల్లాల్లో 500 యుక రాలన్నలను సేకరించవచ్చునని సూచించారు.

మజాగాంలో ఫ్రిగేట్లు నిర్మాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: భారత నౌకాబలానికి అవసరమైన 'ఫ్రిగేట్'లను బొంబాయిలోని మజాగాం నౌకాశ్రయంలో నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు రక్షణమంత్రి శ్రీ చవన్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఇందుకు అవసరమైన సాంకేతిక సహాయం కోసం బ్రిటిష్ కంపెనీలతో, స్వీడిష్ కంపెనీలతో మంతనాలు పోగినట్లు ఆయన తెలియజేశారు.

వారితో మాట్లాడి వ్యవహారం ఖైనలా చేసుకోవానికి త్వరలోనే భారత్‌నుంచి ఉద్యోగుల బృందం ఆ దేశాలకు పోతున్నట్లు ఆయన వెల్లడిచేశారు.

బర్మా సాయుధబలాల దినోత్సవం సందర్భంలో లండన్‌లో వెస్టియన్ క్లబ్బులో జరిగిన విందులో పాల్గొన్న పాకిస్తాన్, భారత్, రష్యా సైన్యాధికారులు వరుసగా బ్రిగేడియర్ ఇర్షద్ అహమ్మద్‌ఖాన్, బ్రిగేడియర్ ఎం. సి. మెహతా, మేజర్-జనరల్ సెర్జీ ఇడెమస్కీ. (యు. పి. ఐ.)

అమ్రోహాలో కృపలానీకి

మంత్రి ఇబ్రహీం పోటీ

మహారాష్ట్ర, బీహారు ఉపఎన్నికలలో ఎక్కువ ఓట్లతో కాంగ్రెస్ విజయం

లక్నో, ఏప్రిల్ 15: అమ్రోహా, ఫరూకాబాదు, జాన్‌పూర్ పార్లమెంటరీ స్థానాలకు జరుగనున్న ఉపఎన్నికలకు నేడు నామినేషన్ పత్రాలు దాఖలు చేయబడ్డాయి.

అమ్రోహా (మొరాదాబాదుజిల్లా) నియోజకవర్గంలో ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు, కేంద్ర నీటిపారుదల మంత్రి, శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రహీం, ఆచార్య జె. బి. కృపలానీలతో సహా 11 మంది నామినేషన్లను దాఖలు చేశారు. అంతకుముందు ఈ స్థానానికి 4 నామినేషన్లు వచ్చాయి.

ఫరూకాబాదు పార్లమెంటు స్థానానికి నామినేషన్ పత్రాలను దాఖలుచేసినవారు డా. రామమనోహర్ లోహియా (సో), మాజీ సమాచార మంత్రి: డా. బి. వి. కేస్కార్ (కాం), శ్రీ భరత్‌సింగ్ రథోర్ (పి. ఎస్. పి.) మరో యిద్దరు.

జాన్‌పూర్ స్థానానికి శ్రీ రాజ్‌దేవ్ సింగ్ (కాం), శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ (జ. సం.)లో సహా 4 గురు నామినేషన్లను దాఖలు చేశారు.

నామినేషను పత్రాల పరిశీలన ఏప్రిల్ 17 వ తేదీన జరుగుతుంది.

అమ్రోహా నియోజకవర్గంనుండి లోక్‌సభకు జరిగే ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిగా ప్రొ. రాంశరణ్‌ను నిలబెట్టాలని కాంగ్రెసు ఖదివరలో నిశ్చయించింది. ఈ స్థానానికి పోటీ చేయవలసిందిగా శ్రీ రాంశరణ్ తదితరులు పెక్కుమంది శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రహీంను కోరినందున వారిప్పుడు అంగీకరించారని అఖిలభారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి పత్రికా ప్రతినిధులకు వెల్లడిచేశారు. ఏ స్థానాన్ని పోటీచేయకుండా వదిలిపెట్టరాదని కమిటీ నిర్ణయించుకున్నదని వారు తెల్పారు.

ముజఫర్‌పూర్ పట్టణ నియోజకవర్గం నుండి బీహార్ శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మోహన్‌లాల్ గుప్తా గెలిచినట్లు నేడు ప్రకటింపబడింది. కాంగ్రెసుసభ్యుడు, శ్రీ దేవ్‌నందన్ సహాయ్ మృతివల్ల ఈ ఖాళీ ఏర్పడింది.

ఎన్నిక వివరాలు:

మొత్తం వోట్లు: 86225

పోలైనవోట్లలో చెల్లినవి: 36.058

శ్రీ మోహన్‌లాల్‌గుప్తా (కాం) 16,827

శ్రీ మహేశ్వర్ ప్రసాద్ నారాయణ్ సింగ్ (స్వ. పా.) 10,702

శ్రీ జనార్దన్ ప్రసాద్ వినాయక్ (జ.సం) 7,713

శ్రీ శాకూర్ ప్రసాద్ (ఇం) 816

కరాద్ నియోజకవర్గంలో కాంగ్రెసుకు విజయం

కరాద్ (సార్త్) నియోజకవర్గంనుండి మహారాష్ట్ర శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో శ్రీ బి. డి. పాటిల్ (కాం) 22,000 వోట్లకన్నా ఎక్కువతేడాతో ప్రత్యర్థి శ్రీ నాథ్ చవన్ (రైతు, కార్మికపార్టీ)పై గెలపొందారని నేడు బొంబాయికి అధికారవార్త చేరింది. ఎన్నిక ఫలితంగూర్చి అధికార ప్రకటన వెలువడవలసివున్నది. శ్రీ వై. బి. చవన్ రక్షణమంత్రిగా నియమింపబడటంవల్ల ఈ ఉపఎన్నిక జరిగింది. నేడిచట లభ్యమైన వివరాలనుబట్టి శ్రీ పాటిల్‌కు 31,356 వోట్లు, శ్రీ నాథ్ చవన్‌కు 9,119 వోట్లు లభించినట్లు తెలుస్తున్నది.

గత సార్వత్రిక ఎన్నికల్లో ఈ నియోజకవర్గంనుండి మొత్తం నలుగురు పోటీచేశారు. వారిలో శ్రీ వై. బి. చవన్ సంయుక్త మహారాష్ట్రసమితి టిక్కెట్టుపై నిలబడిన రైతు కార్మికపార్టీ అభ్యర్థిని 25,000 వోట్లకన్నా ఎక్కువతేడాతో ఓడించారు.

సరిహద్దు వివాదంలో ప్రస్తుత స్థితికి మూర్తీభవించిన బాధ్యత చైనాదే

కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గం ఉద్ఘాటన

పెకింగ్ ప్రభుత్వం దారికి వచ్చేటట్లు చేయటంలో తోడ్పడవలసిందని ప్రపంచ ప్రజాస్వామ్యాలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: చైనా భారత్ సంబంధబాంధవ్యాలలో ప్రస్తుత 'అవాంఛనీయ పరిస్థితి'కి 'పూర్తి బాధ్యత' చైనా ప్రభుత్వానిదేనని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం వక్కాణించింది.

నాల్గురోజులనుంచీ జరుగుతున్న ఈ కార్యవర్గ సమావేశం గతరాత్రి ముగిసింది. చైనా భారత్ సరిహద్దు తగాదామీద, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతిపాదనలమీద కార్యవర్గంచేసిన తీర్మానాలు నేడు విడుదల చేయబడినాయి.

చైనాకు సంబంధించిన తీర్మానంలో, కార్యవర్గం ఈ దిగువ అభిప్రాయాలు వెల్లడించింది. కొలంబో ప్రతిపాదనలను అంగీకరించకపోవటం ద్వారా చైనాయే ఉభయదేశాలమధ్య సంప్రతింపులు ప్రారంభం అయ్యేందుకు అవకాశంలేకుండా చేసింది. పైగా చైనా తనవంతట తానుచేసిన ప్రతిపాదనలనే భారతదేశం అంగీకరించేటట్టు చేసేందుకు బేసబుగా మొండిపట్టుపట్టటం, భారతదేశం గురించి దుష్ప్రచారం కొనసాగించటం చాలా శోచనీయం.

చైనా ఈ చైనభరిని కట్టిబెట్టి కొలంబో ప్రతిపాదనలను అంగీకరించేటట్లూ, ఆరీత్యా సంప్రతింపులు ప్రారంభమయ్యే అవకాశం ఏర్పడేటట్లూ ప్రపంచప్రజాస్వామ్యాలూ, ప్రధానంగా సోషలిస్టు, ఆఫ్రికా, ఆసియా దేశాలూ, వాటి పలుకుబడిని వినియోగించాలని ఈ సంఘం కోరుతున్నది.

వస్తుత ప్రతిష్టంభనవల్ల చైనా అంటే భయసంశయాలు అట్లాగేవుండి, భారతదేశంలోని మితవాదులు వైఖరా ప్రభుత్వ అభ్యుదయవిధానాలను విమర్శించేందుకూ, సామ్రాజ్యవాదులనుంచి సైనికసహాయం తీసుకోవాలని ప్రచారంచేసేందుకూ సావకాశం ఏర్పడుతోంది.

అమెరికా సామ్రాజ్యవాదులు భారతదేశ అవసరాన్ని అవకాశంగా తీసుకొని, చైనాను ఆనుకొనివున్న ఆసియా దేశాలను కూడగట్టి, రాజకీయ సైనిక సంబంధాలలో పాశ్చాత్యులకు అనుకూలంగా వుండే ఒక కూటమిని ఏర్పరచవలసిందిగా భారతదేశాన్ని కోరుతున్నారు. ఆ రీత్యా ఆ పేరు లేకున్నా ఒక కొత్త ఆగ్నేయాసియా రక్షణ కూటమిని ఏర్పరచాలనీ, అందులో ఆసియాలోని ఇతర దేశాల కు ప్రతినిధిగా భారతదేశాన్ని ఇరికించాలనీ వారి అభిప్రాయం.

ఈ ప్రయత్నాలనూ గగన రక్ష కవచం నుకూర్చుతామనే వాగ్దానాలనూ, మన దేశంలో స్థావరాలను కోరటాన్నీ, కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు అప్పగించేటట్లు చేస్తున్న ఒత్తిడినీ భారత ప్రజలు అత్యంత జాగరూకులై గమనిస్తూ వుండాలి.

భారత ప్రభుత్వం అమెరికా కోరిక సమసరించి తన ప్రధాన విధానాలను మార్చుకోవటానికి నిరాకరించినా, అవాంతర పరిస్థితి పేరిట వారి కోరికలను కొన్నిటని మన్నించింది. ఢిల్లీలో అమెరికా సైనిక ప్రతినిధిని వుంచటానికీ, అమెరికా సైనిక పరిశీలకులకు తనిఖీ హక్కు ఇవ్వటానికీ అంగీకరించింది. రావిధంగా చేయటం, ఏ రాజ్యకూటమిలో చేరరాదన మన విధానాన్ని విడనాడేటట్లు వొత్తిడి చేయటానికి, మన సార్వభౌమాధికారానికి ముప్పు తెచ్చిపెట్టటానికి అమెరికా సామ్రాజ్య వాదులను ప్రోత్సహించక మానదు.

తన కాళ్ళమీద తాను నిలబడే స్వతంత్ర రక్షణ విధానానికి భారతదేశం దృఢంగా కట్టుబడి వుంటే మిత్రరాజ్యాలన్నిటిమంచీ మనకు కావలసిన సైనిక సంబంధాలన్నీ సమకూరగలవు. అందుకు మన ప్రధాన విధానాను మార్చుకోవలసిన పనేలేదు. సామ్రాజ్యవాదుల ఒత్తిడికి చోటిస్తే మితవాద వర్గానికి ప్రోత్సాహం అధికమౌతుంది. మన సార్వభౌమాధికారానికి ముప్పుకలుగుతుంది. ఏ రాజ్యకూటమిలోనూ చేరరాదన్న విధానం బలహీనపడుతుంది. శాంతిని వాంఛించే సకల దేశాలూ నిరుత్సాహపడిపోతాయి.

చైనాతో సరిహద్దు తగాదాను మధ్యవర్తిత్వంద్వారా పరిష్కరించుకొనటానికి భారత ప్రభుత్వం చూపిన సంసిద్ధతను ఈ పార్టీ పూర్తిగా బలపరుస్తున్నది. తాటాట్టిన కుందేటికి మూడేళ్ళు అనే చైనా వైఖరి దృష్ట్యా సంప్రతింపులు ప్రారంభమయేలా చేసేందుకు మిత్రరాజ్యాల సహాయం పొందటానికి శాయశక్తులా కృషిచేయటం భారతదేశపు బాధ్యత అయింది.

మనదేశపు భవిష్యత్తు, కాంగ్రెస్‌వారూ, కమ్యూనిస్టులూ, దేశభక్తి గలవారందరూ, అభివృద్ధి నిరోధకులైన మితవాదులను, ఏ రాజ్యకూటమిలోనూ చేరరాదన్న విధానానికి వ్యతిరేకులనూ, పాశ్చాత్యదేశాలతో సైనికమైత్రి బంధం ఏర్పరుచుకోవాలనేవారిని పరాభూతం చేయటానికి ఏకకాటమీదనే ఆధారపడి వుంటుంది. అటువంటి జాతీయప్రజాస్వామ్య శక్తులు సమైక్యతే పటిష్ఠమైన దేశరక్షణకు దోహదం కాగలదు. గౌరవకరంగా శాంతిని సాధించేందుకు మార్గంకాగలదు.

కమ్యూనిస్టుపార్టీ దేశమంతటా ఈదిగువ నినాదాలతో ప్రచారోద్యమం జరపాలని కార్యవర్గం ఈ తీర్మానంలో కోరింది:

ఏరాజ్యకూటమిలోనూ చేరనివిధానమే దేశానికి క్షేమకరం.

దేశరక్షణకు మనకాళ్ళపై మనం నిలబడేటట్టు చూసుకోవాలి. రక్షణ సామగ్రోత్పత్తి విషయంగా జరపాలి. ఇతరదేశాలనుంచి సమస్త సాంకేతిక ఆర్థికసహాయాన్నీ పొందాలి.

అత్యవసరమైన ఆయుధాలను ఎక్కడి నుంచైనా సరే వ్యాపారపరంగా కొనుక్కోవాలి.

కేంద్రబడ్జెట్ ప్రతిపాదనలపై ఈ కార్యవర్గం చేసిన తీర్మానాలలో ఈదిగువ జాతీయులు నున్నాయి. మిగతా ఆర్థిక వ్యవస్థ కేటాయింపు, ప్రజాసామాన్య తేమం పెంపొందించటం, బ్యాంకులను, మానివిరామనూ జాతీయంచేయటం, ధనికులు జాతీయ ప్రయోజనాల పరిపూర్తికి తగునిదంగా 'లాభదాయకే'టట్టు 'నిబంధం' చేయటం అవసరం. పేదప్రజలపై భారాన్ని భుజంమంజేసే పన్నులు, మంకాలుతగ్గించాలి. అప్పులు అంకెలు 1951 లో 70 కోట్లు వుండేవి. ఈ సంవత్సరం 700 కోట్ల వరకు పెరిగాయన్నది. గమనార్హం. ఎగుమతి రాష్ట్రాలు విధించే అమ్మకపుపన్ను, భూమిశిస్తుమీద సర్చార్జి వగైరాలు వుండనేవ్యాయిస్తూ ఉండటం పట్ల ఏకాన్ని మరి సారార్థ పరిశీలన చేయరాదు.

నగదుకు 22 వన్నెల బంగారంవాడకపోవటం. ఒక కిలోటుంబానికి ఇంత బంగారంవుండవచ్చును అని నిబంధన పరిమితి నిర్ణయించాలి. పన్నుపాటు లేకుండాపోయిన స్వర్ణకారులకు వేరే జీవనోపాధి చూపి సహాయంచేయాలి, కోటీశ్వరులు, లక్షాధికారులవద్దనున్న బంగారపు నిల్వల బయటకు వచ్చేటట్లు చేయాలి.

ప్రభుత్వవ్యాపారాన్నివిస్తరించాలి. ముఖ్యంగా అపారధాన్యాలు, సరుకుల దిగుమతులు ప్రభుత్వ వ్యాపారసంస్థలద్వారా జరిగేటట్లు చూడాలి.

సూపర్ ప్రాఫిట్స్‌టాక్స్ విధించటం, కంపెనీ రాబడిపన్నులను పైస్థాయిలో హెచ్చించటం మంచిది. కంపెనీలపైన సంపద పన్నుకూడా విధించాలి.

చైనాపత్రిక విమర్శకు విపులమైన జవాబు

రష్యా చైనాలమధ్య అదర్శ సంబంధమైన తగాదాలో తమను సమర్థించని కమ్యూనిస్టు పార్టీలపై చైనా కమ్యూనిస్టుపార్టీ 'పీపుల్స్ డెయిలీ'ద్వారా చేసిన విమర్శకు భారత కమ్యూనిస్టుపార్టీ త్వరలోనే ఒక విపులమైన సమాధానాన్ని ప్రచురించనున్నది. దీనిని శ్రీ ఎస్. ఎ. డాంగే రచిస్తున్నారు.

'పీపుల్స్ డెయిలీ'లో పడిన విమర్శలు అబద్ధాలు, అభాండాలు, దూషణలతో నిండి వున్నదనీ, అటువంటి విమర్శలను ప్రచురించటం ఒకదేశపుపార్టీ మరొకదేశపు పార్టీపట్ల ప్రవర్తించవలసిన పద్ధతికి పూర్తి విరుద్ధమనీ కార్యవర్గం అభిప్రాయపడింది.

పార్టీ వారపత్రిక 'న్యూ ఏజ్'కి శ్రీరమేశ్ చంద్ర సంపాదకుడుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయారు.

ఏలూరులో రిక్షాడ్రైవర్ల సమ్మె విరమణ

ఏలూరు, ఏప్రిల్ 15: 11 రోజులుగా జరుగుతున్న సైకిల్‌రిక్షావాళ్ల సమ్మె నేటివుదయం విరమించుకోబడినది. రిక్షా యజమానులకు, డ్రైవర్లయూనియన్ ప్రతినిధులకు మధ్య రాజీకుదిరింది. ప్రస్తుతమున్న అద్దెరు 1-75 నయాపైసలకు తీక్షాలు తీసుకోవాలి (తొక్కేందుకు రిక్షాడ్రైవర్ల యూనియన్ అంగీకరించింది. సమ్మె ప్రారంభించినప్పుడు రు. 1-50 నయాపైసలకు రిక్షాను అద్దెకు యివ్వాలని డ్రైవర్లు కోరారు. ఈ సమస్యను పరిశీలించి యికముందు రిక్షాకు ఎంత అద్దె యివ్వాలన్నది నిర్ణయించేందుకు రిక్షా యజమానులు, వర్కర్లుకలిసి ఒక సంఘాన్ని నియమించాలి అని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. (స్వ. వి.)

నేటి యుద్ధాల పరిణామం ఒక్క సైనిక బలంపై మాత్రమే కాక, ప్రతి పౌరుని జీవిత విధానంపైనా, సహకారంపైనా కూడా ఆధారపడి ఉన్నది."

మన జవానుల్లో ధైర్య సాహసాల కేమాత్రం లోటులేదు. కాని, వారికి యుద్ధ పరికరాలు, ఆహార సామగ్రి, దుస్తులు సకాలంలో సరఫరా కావాలి.

రైల్వేలు ఈకార్యభార నిర్వహణకు కంకణం కట్టుకున్నాయి. మన సువిశాల మాతృదేశంలో మూలమూలలనున్న ప్రశాంత ప్రదేశాలనుంచి, అవదకు, గుజీయైయున్న సరిహద్దులదాకా రైలు వ్యాగనులు అత్యంతావశ్యకమైన ఈ సరకుల్ని అతి త్వరితంగా సరఫరా చేస్తున్నాయి.

మీ అదనపు సామానులు ఈ అత్యవసర వస్తు సరఫరాకు అడ్డు రానివ్వకండి.

రైల్వేవారికి తోడ్పడితే జవాన్లకు తోడ్పడ్డట్టే

తక్కువ సామాన్లతో ప్రయాణం చేయండి

దక్షిణ రైల్వే

INDIAN RAILWAYS

PHILIPS

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియోలు కొత్తరకములు

PHILIPS PHILETTINA B2CA17U (MAINS)



2-బ్యాండులు రూ. 214/-

PHILIPS TRANSISTOR PORTABLE L4CA18T

3-బ్యాండులు-7 ట్రాన్సిస్టరులు రూ. 415/

PHILIPS PHILETTA DE LUXE B3CA17U



3-బ్యాండులు-5 వాల్వు రూ. 339/-

PHILIPS INTERNATIONAL B4CA97A



4-బ్యాండులు-6 వాల్వు రూ. 551/-

PHILIPS MINOR B4CA17A (MAINS)



4-బ్యాండులు-6 వాల్వు రూ. 415/-

PHILIPS TRANSISTOR ACE B5CA19T



4-బ్యాండులు 7-ట్రాన్సిస్టరులు రూ. 674/-

PHILIPS MAJOR B5CA97A



4-బ్యాండులు-7 వాల్వు 2 స్పీకర్లు రూ. 675/-

PHILIPS TRANSISTOR PHILETTA B3CA09T

-బ్యాండులు-7 ట్రాన్సిస్టరులు రూ. 349/-

పన్నులు అదనము

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు అనుమతి పొందిన ఫిలిప్స్ రేడియో డీలర్సు:—

టెలి

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్సంవత్సర చైత్ర బహుళ అష్టమి బుధవారం

1963 సం॥ ఏప్రిల్ 17 బుధవారం బహుళ అష్టమి రా. 8 21; ఉత్తరాషాఢ రా. 9 12; శేష వర్జ్యం 6-20 కు; వర్జ్యం రా. 1 12 ల 2-48 కు.

బహుళ నవమి ఏప్రిల్ 18 గురువారం రుక్మి నవమి సా. 7-42; శ్రవణం రా. 9-12; వర్జ్యం రా. 1-4 ల 2 57 కు.

ఆంధ్రపత్రిక

ఓమ్రేయుడు యొనరించిన
బలవర యుద్ధము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయుణము పరమధర్మమదియుఁ గెల్వన్.
(మహాభారతము)

చైనా నాయకుల వ్యూహం

చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ మావోచి, విదేశాంగమంత్రి మార్షల్ చెన్-ఇలు, ఆగ్నేయాసియాలో ఇప్పుడు ప్రారంభించిన పర్యటన విశేషమైన ఆసక్తి కలిగిస్తోంది; అది సహజంకూడా. ఈఇద్దరు ఆసియాలో ఒక బలీయమైన దేశానికి చెందిన ముఖ్యులు. అందులోనూ చైనా కమ్యూనిస్టు దేశంగా మారినతరువాత ఆ దేశపు అధినేత, విదేశాలకు వెళ్ళడం ఇదే ప్రథమం. ఏదో బ్రహ్మాండమైన వ్యూహంలేనిదే వీరిలా బయలు దేరరు. భారతదేశంతో సంఘర్షణకు తలపడి శత్రుత్వాన్ని పెంచుకుంటున్న ఈసమయంలో వీరి యాత్రకు పూనుకోవడం భారతదేశంపై ఆగ్నేయ ఆసియాలో సద్భావాన్ని నిర్మాణించి, వాటిని తమవైపు త్రిప్పుకోవాలనే.

మావోచి, చెన్-ఇలు తమ పర్యటనకు ఎంచుకున్న ఇండోనీషియా, కంబోడియా, బర్మాలు నగిమార్గ సంఘర్షణలో భారతపాక్షంయొక్క ఔచిత్యాన్ని చాలామటుకు అర్థంచేసుకున్న దేశాలు; అంతేగాకుండా అలీనకూటమి ప్రతిపాదనలను రూపొందించిన ఆరు దేశాలకు చెందినవి. అందువల్ల కొలంబో ప్రతిపాదనలను తిరస్కరించిన ఫలితంగా, దిగజారిపోయిన తమ ప్రతిష్ఠను పునరుద్ధరించుకుని, భారతదేశాన్నే దురాక్రమణ దారుగా చిత్రించి, భావదండయాత్రకు తగిన ప్రాతిపదిక ఏర్పాటు చేసుకోవాలని వీరి ఉద్దేశ్యం; ఈ మూడు దేశాలలో ఇండోనీషియా చాలా ముఖ్యమైనదిగా చైనానాయకులు పరిగణిస్తున్నారు. అందుకు అనేక కారణాలున్నాయి: (1) ఆగ్నేయాసియాలో ఇండోనీషియా పెద్దదేశం (2) అక్కడ 20 లక్షల సభ్యత్వంగల బలీయమైన కమ్యూనిస్టుపార్టీ ఉండటమేగాక అది సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామినిగాకూడా ఉన్నది. (3) ఇంతబలమైన కమ్యూనిస్టు పార్టీ ఉన్నప్పటికీ సరిహద్దు వివాదంలో ఇండోనీషియా పైఖరి చైనాకు అనుకూలంగా లేదు. (4) అన్నింటికన్నా ముఖ్యం రిప్యాకు సమకు ప్రచ్ఛన్నయుద్ధం సాగుతున్న ఈ సమయంలో ఇండోనీషియా నానాటికీ రిప్యాకు మరింతసన్నిహితమవుతోంది. ఈ కారణాలన్నింటిని పురస్కరించుకునే, ముందు వారు ఇండోనీషియా వచ్చారు. ఎనిమిది రోజులపాటు దీర్ఘంగా మకాం వేయడంకూడ ఇందుకోసమే.

మావోచి, చెన్-ఇలు ఇండోనీషియాను, ఇండోనీషియా అధినేతను ఘనంగా స్తుతించారు; మలయాసియా నిర్మాణంపట్ల ఇండోనీషియా వ్యతిరేకతను సమర్థించారు. ఈ పొగడ్తలలో ఇండోనీషియా నాయకులు కూడా ఏమాత్రం తీసిపోలేదు. ఈ ఘనస్వాగతాలు, ఈ స్తోత్రపాఠాలనుబట్టి, ఉభయదేశాలు సన్నిహితమైపోయినట్లు భ్రమపడివలసిన పని లేదు. అపారమైన సైనికశక్తి, దురాక్రమణ మనస్తత్వంగల చైనాపట్ల ఇండోనీషియా నాయకులు మరో విధంగా ప్రవర్తించడానికికూడ వీలు లేదు.

అయితే సుకర్ణోవంటి నాయకులు, పొగడ్తలతో, నినాదాలతో మోసపోయేవారు కారు. చైనా మన స్తత్వం ఎటువంటిదో స్వానుభవంవల్ల వారికి తెలుసు. 1960 లో తమ దేశంలోని చైనీయుల పౌరస్వత్వ సమస్యపై ఎంతబాధకు గురిచేశారో వారికి తెలియనిది కాదు. ఆసియా, ఆఫ్రికాల సామరస్యం శాంతిభద్రతల రక్షణ, సహజీవనం ఇత్యాది ధర్మసూత్రాలు ఎన్ని చైనా నాయకులు వల్లించినప్పటికీ, ఈ ఉభయ ఖండాలన్నీ సామరస్యతలకు, సహజీవనానికి ఆధారభూతంగా తమదేశంలో బాండుంగ్‌లో జరిగిన మహాసభ రూపొందించిన సూత్రాలను చైనా చిత్రవధచేసి భారత్ పైఎలాపచ్చిదురాక్రమణ సాగించిందీ ఇండోనీషియాకు విదితమే. కొలంబోసమావేశంలో తలిమ్మా ఐదుదేశాలతోపాటు, తాము ఎంతోకష్టపడి భారత-చైనాలమధ్య సామరస్యంకోసం రూపొందించిన ప్రతిపాదనలను చిత్తుకాగితంలా చైనా ఎలా తృణీకరించివేసిందీ ఇండోనీషియా మరువలేదు. చైనానాయకుల రాకను పురస్కరించుకుని వివాదంలో భారత వైఖరిలోగల సామంజస్యాన్ని మరొకమారు వివరించి, ఇండోనీషియా మధ్యవర్తిత్వాన్ని కోరడంలో శ్రీ నెహ్రూ మంచిపనిచేశారు. ఇందువల్ల తమ చిత్తశుద్ధిని, నిజాయితీని నిరూపించుకోవలసిన సంకటస్థితిలో చైనా పడింది. సుకర్ణోకు నెహ్రూలేఖపై చైనా పత్రికల ఆగ్రహావేశాలనుబట్టి ఆసంగతి తేలిపోయింది.

ఇండోనీషియాకు చైనా నాయకుల రాకలో మరో ఉద్దేశ్యం రిప్యాకు మరింత సన్నిహితంగాకుండా ఇండోనీషియాను తమవైపు త్రిప్పుకొని, తద్వారా ఆగ్నేయాసియాలో తమ ప్రాబల్యాన్ని నిరూపించుకోవాలని. ఇక్కడకూడ చైనాకు శృంగభంగం తప్పదు. రిప్యా ఇండోనీషియాకుఇస్తున్న ఆర్థిక సహాయంగాని, సైనిక సామగ్రి సహాయంగాని చైనా ఇప్పుడేగాదు కొన్నిదశాబ్దాలవరకూ చేయలేదు; పైపెచ్చు చైనా దురాక్రమణ తత్వాన్ని యుద్ధోన్మాదాన్ని వదులుకోనంతవరకూ ఇండోనీషియాను సన్నిహితం చేసుకోగలగటం అసంభవం. కనుక మొత్తంమీద వారిపర్యటన ఆడంబరంగా ప్రారంభమైనా పెద్దగా సాధించగలిగేదేమీ ఉండెదని అనుకోవచ్చు.

ఫిలీకిరష్యాసాంస్కృతిక ప్రతినిధివర్గం రాక

మనీలా, ఏప్రిల్ 15. ఐదుగురు సభ్యులతో కూడిన సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం నేడు ఇక్కడకు చేరింది.

ప్రతినిధివర్గం ఈ నెలాఖరువరకూ మనదేశంలో ఉంటుంది. ప్రొఫెసర్ పెట్రోవిస్కీ నాయకత్వం వహిస్తున్నారు.

దొంగనోట్ల కేసు:

బళ్లారిలో తొలిముద్రణ: అప్రూవర్ కథనం

సుభాన్‌ను రంగంలోకి దింపిన పద్ధతి

మదరాసు, ఏప్రిల్ 15: అంతర్రాష్ట్ర దొంగ వందరూపాయలనోట్ల అభియోగంలో ఎనిమిదవ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు శ్రీ కె. యస్. శంకరలింగంకోనార్ ఎదుట మొదటి అప్రూవర్ నారాయణస్వామిరాజు నేడు సాక్ష్యమిస్తూదొంగనోట్లను అచ్చువేయటానికి జరిగిన కుట్ర వివరాలను పేర్కొన్నారు.

రెండవ అచ్చు యంత్రాన్ని అమ్మివేసిన తరువాత ఏడవ నిందితుడు సోమురెడ్డి 1961 ఏప్రిలోగోదావరి జిల్లాలోని కవిటంకు వెళ్లాడని నారాయణస్వామిరాజు చెప్పారు. నాలుగురోజుల తరువాత యిక్కడికి తిరిగివచ్చి తనను కలుసుకున్నాడనిగూడా ఆయన తెలిపారు. సందర్భరూపాయలనోటు ఫోటో ఎన్‌లార్జిమెంటులో గీతలను స్పష్టంగా గుర్తుపెట్టవలసినదిగా సోమురెడ్డి (ఏడవ నిందితుడు), (రేరా ములునాయుడు (పదవ నిందితుడు)' నరసింహులుచెట్టి (తొమ్మిదవ నిందితుడు) వెంకటస్వామినాయుడు (చింతాద్రిపేట)కు చెప్పారు. ఇండియన్ ఇంక్ (సిరా)తో ఆయన వాటిని గుర్తుపెట్టారు. (ఈ ఫోటో ఎన్‌లార్జిమెంట్లును కోర్టులో దాఖలు చేయబడ్డాయి.) రెండురోజుల తరువాత అప్రూవరు, యింకోటోకర్ కన్నన్‌ను కలుసుకొని దొంగనోట్లు తయారీలో సోమురెడ్డికి గల శక్తి సామర్థ్యాలను గురించి తెలియజేశారు. దీనికి పెట్టుబడి పెట్టేందుకు ఒక మనిషిని ఎవరినైనా చూడవలసినదిగాగూడా కోరారు. ఈ 'జాదంలో ఉత్పాదామున్న మభావ్ (అరవ నిందితుడు)అనే వ్యక్తికి వ్రాసి తెలుసుకుంటానని కన్నన్ చెప్పారు.

ఈ సమయంలో సుభాన్ న్యాయవాది శ్రీ వి. టి. రంగస్వామి అయ్యంగార్ కల్పించుకొని, కన్నన్ పట్టుబడలేదనీ, నిందితుడుగా గాని, సాక్షిగా గానీ అయన కోర్టులోలేదనీ కాబట్టి కన్నన్‌కు సంబంధించి అప్రూవర్ చెప్పిన సాక్ష్యాన్ని అనుమతించే విత్రోదనీ వాదించారు.

దీనిపై స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ యస్. కృష్ణస్వామిరెడ్డి మాట్లాడుతూ కుట్రకు సంబంధించిన సాక్ష్యాన్ని రాబట్టటంలో ఒక కుట్రదారుడు చెప్పిన మరొక కుట్రదారుని చర్యలను గమనించవలసి ఉంటుందన్నారు.

తరువాత, అప్రూవర్ యింకా యీవిధంగా చెప్పారు "సుభాన్. కన్నన్‌కు మనిఆర్డరుపంపి బళ్లారికివచ్చి తనను కలుసుకొనవలసి నదిగా కోరారు. నేను (అప్రూవరు) కన్నన్ కలిసి బళ్లారివెళ్ళి, సోమురెడ్డినిగురించి సుభాన్‌తో మాట్లాడాము. సోమురెడ్డేగూడా బళ్లారి వచ్చి తనను కలుసుకోవాలని సుభాన్ చెప్పారు. ఆటుతరువాత నేను మదరాసువచ్చి, సోమురెడ్డిని, బళ్ళారివెళ్ళి, సుభాన్‌ను కలుసుకొనవలసినదిగా లేఖ వ్రాశాను. అయిదారురోజుల తరువాత సోమురెడ్డి మదరాసువచ్చి నన్ను కలుసుకున్నారు. బళ్ళారివెళ్ళి సుభాన్‌ను కలుసుకోవటం తనకు సాధ్యంకాదని అయన తెలియజేరారు. సుభాన్‌నుగురించి అక్కడ దర్యాప్తు చేయగా అతడు ధనవంతుడనే తేలింది. అంతటి వ్యక్తిని 'చేజిక్కించుకుంటే' మా 'పిచిక' పారుతుందని ఆశించాము. తరువాత సుభాన్‌కు నాకు మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు నడిచినవి."

సాక్ష్యాధారంగా ఉత్తరం దాఖలు

ఈ సందర్భంలో అప్రూవర్ వ్రాసిన ఒక ఉత్తరం సాక్ష్యాధారంగా దాఖలు చేయబడ్డది. ఈ వ్యవహారం యితరులకు తెలియకుండా ఉండటంకోసం తాను, సుభాన్‌కు వ్రాసే ఉత్తరాలలో సంకేతపదాలను ఉపయోగించి వ్రాసినట్లు అప్రూవర్ చెప్పారు. ఆరవ నిందితుడు సుభాన్ యింతకుముందు ఈ సంకేతాలను సూచించగా అందుకు అప్రూవర్ అంగీకరించారు.

"ఈ విషయమై జరుగుతున్న వర్తలు సుభాన్ (అరవ నిందితుడు) బాబునాయుడు (ఎనిమిదవ నిందితుడు) సోమురెడ్డి (ఏడవ నిందితుడు) కి మాత్రమే తెలుసు.

కొద్దిరోజుల తరువాత నేను తమిళనాడు బళ్లారి రావలసినదిగా కోరుతూ సుభాన్ ఒక తంతివార్త పంపారు. ఈలోగా డిజైనుతయారు చేసేపని వెంకటస్వామినాయుడు పూర్తి చేశారు. నేనూ బళ్లారికులు తయారుచేరుచటకు బళ్లారి రావలసినదిగా కోరుతూ సుభాన్ ఒక తంతివార్త పంపారు. ఈలోగా డిజైనుతయారు చేసేపని వెంకటస్వామినాయుడు పూర్తి చేశారు. నేనూ బళ్లారికులు తయారుచేరుచటకు బళ్లారి రావలసినదిగా కోరుతూ సుభాన్ కు చూపించటం జరిగిందని సేర్కొన్నారు. నేనూ బాబునాయుడు, అప్రూవరు మదరాసుకు తిరిగివచ్చారు. మదరాసులో, కొనవలసిన సామగ్రుల జాబితాను సోమురెడ్డి యిచ్చారు. బాబునాయుడు, అప్రూవరు నగరంలో తిరిగి రెండు రకాల బాండు కాగితాన్ని కొన్నారు. పదిహేనురోజుల తరువాత ఒక కటింగ్ యంత్రాన్ని కొని లారీలో అనంతపురానికి పంపించారు. ఈ వస్తువుల సన్నిటిని బాబునాయుడు యింటివద్దనే ఉంచటం జరిగింది. తరువాత కొద్దిరోజులకు ఆయన, బాబునాయుడు యిద్దరూ యీ వస్తుసామగ్రి తీసుకొని బళ్ళారికి బయలుదేరి వెళ్ళారు.

అచ్చుయంత్రం కొనుగోలు

కటింగ్‌యంత్రాన్ని తీసుకొని రావటంకోసం, అప్రూవరు, బాబునాయుడును నెటబెట్టుకొని బళ్ళారినుంచిఅనంతపురం వెళ్ళారు. కాని అది వచ్చిఉండలేదు. సోమురెడ్డి తన స్వగ్రామమైన కనిటంకట్ట ఉన్నారు. అప్రూవరు మదరాసుకు తిరిగివచ్చి, తనను బాబునాయుడును నిడదవోలు రైల్వేస్టేషన్ వద్ద కలుసుకొనవలసినదిగా కోరుతూ ఆయన తంతి పంపించారు. అదేవిధంగా సోమురెడ్డివారిని కలుసుకున్నారు. అంతా కలిసి సామర్లకోట వెళ్ళారు. విశాఖపట్నంజిల్లా పాయకరావుపేట వాస్తవ్యుడైన పల్లపర్తి కృష్ణమూర్తి అనే ఒక అచ్చువిదానిని సోమురెడ్డి తీసుకువచ్చారు. అంతాకలిసి నర్సీపట్నం వెళ్ళారు 2600 లకు ఒక అచ్చుయంత్రాన్ని కొన్నారు, ఆ యంత్రాన్ని పూడదీసి తుని తీసుకువచ్చారు. దానిని అక్కడ జాజికాయచెక్కల పెట్టెలలో బంగీచేసి లారీమీద మదరాసుకు పంపించారు.

వీరు మదరాసుకు తిరిగి రావటంతోనే, సుభాన్ తౌజండ్ లైట్స్ (వెయ్యిదీపాలు)వద్ద ఒకచోట ఉన్నట్లు, తెలుసుకొని ఆయనను చూడటానికి వెళ్ళారు. ఆయన చెప్పినప్రకారం యీ యంత్రాన్ని బొంబాయి ఎస్ పెస్‌లో బళ్ళారి పంపించటం జరిగింది. సుభాన్ బీడీ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న బి. వి. నాయుడు అనే ఒకతను యీ యంత్రాన్ని తీసుకుపోయారు. బాబునాయుడు, అదివరకు కొన్న యితర వస్తువులను బళ్ళారికి తీసుకొని పోయారు. ఒక వారంరోజులు గడిచినతరువాత సోమురెడ్డి, పి. కృష్ణమూర్తి, తాను బళ్ళారి వెళ్ళారు. గాంధీనగర్‌లో ఒకయిల్లు తీసుకొని అందులో వీరు కాపురంపెట్టారు.

తరువాత, అప్రూవరు మాట్లాడుతూ బళ్ళారిలో కృష్ణమూర్తి యంత్రాన్ని బిగించటం, బాండు కాగితాన్ని వందరూపాయల నోటు ప్రమాణంలో కటింగ్‌చేయటం, వందరూపాయలనోటు బ్లాకుతో ముద్రణతీయటం, ఈ మొదలైన వివరాలన్నీ తెలిపారు. సోమురెడ్డి, బ్లాకుపెట్టి కాగితాన్ని వస్తుయిస్తుండగా కృష్ణమూర్తి యంత్రాన్ని నడపించారు. మొదట తీసిన కొన్ని ముద్రణలను సుభాన్‌కు చూపించారు. తనవంతా గమనిస్తూ ఆయనగూడా ఆ సమయంలో అక్కడే వున్నారు. అవి తృప్తికరంగా లేవని తోచింది. మరింత స్పష్టంగా ముద్రవచేటట్లు చేయటానికి కృష్ణమూర్తి ప్రయత్నిస్తుండగా యంత్రం కాస్తా చెడిపోయింది. అందుకు సుభాన్ చాలా కష్టపడి రైలుఖర్చులిచ్చి కృష్ణమూర్తిని పంపివేశారు.

తరువాత ధర్మవరంనుంచి కరీం (ఆయిదవ నిందితుడు) అనే మరో అచ్చువానినాన్నిని సుభాన్ రప్పించారు. కరీం, ఆ యంత్రాన్ని బాగుచేసి అచ్చువేయటానికి ప్రారంభించగా యంత్రం మళ్ళీ చెడిపోయింది. ఇక అది లాభకరం లేదని ఇంకోయంత్రాన్ని కొనాలని నిర్ణయించబడ్డది. అందుకోసం సుభాన్ డబ్బుకూడా యిచ్చారు.

ఈ ఘట్టంలో నాటికి విచారణ పొయిందడ్డది,

వియంతియెన్, ఏప్రిల్ 13: లావోస్ తటస్థవర్గంలో పామపక్షాలన్ని బలపరచే ఉన్నత పోలీస్ అధికారిని ఇన్ని ఎవరో కాల్చి చంపారు.

ఆయనపేరు లెఫ్టినెంట్‌కాంతి. ఈ దురంతం ఆయన స్వగృహంలోనే జరిగింది. కొంతమంది పిల్లలకు పాఠం చెబుతుండగా ఎవరో కిటికీలోనుంచి కాల్చి చంపారట.

కేంద్రపాలిత ప్రాంతాలు

నిమ్నజాతులవారికి స్థానాల కేటాయింపు

సమష్టి పరిశీలక సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: గోవా, దామన్ డయ్యూలలో మినహా, మిగతా కేంద్ర పాలిత ప్రాంతాల శాసన సభలలో నిమ్నజాతుల వారికీ, కులాలవారికి జనాభా దామాషాను బట్టి స్థానాలు ప్రత్యేకించాలని, ఆ ప్రాంతాలలో శాసనసభలు, మంత్రి మండలులు ఏర్పాటు చెయ్యడానికి తలపెట్టిన బిల్లును పరిశీలించిన సమష్టి పరిశీలక సంఘం సిఫార్సు చేసింది.

పరిశీలక సంఘం నివేదికను, ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తి రావు నేడు సభకు సమర్పించారు.

గోవా, దామన్, దివ్యాలలో నిమ్నజాతుల, కులాలవారి జనాభా లెక్కలు సేకరించలేదనీ, ఆ లెక్కలు ఇప్పుడు సేకరించదలిస్తే ఎన్నికలు వాయిదా వేసుకోవలసి రాచున్నదనీ సంఘం పేర్కొన్నది. అంతేకాక, ఈ ప్రాంతంలో ఈ వర్గాలకు చెందిన వారి జనాభా ఎక్కువగా ఉండకపోవచ్చునని కూడా తెల్పింది.

కేంద్ర పాలిత ప్రాంతాల పరిపాలనాధికారులు ఆ ప్రాంతాల శాసనసభ వ్యవహారాలలో గాని, దాని ఉపసంఘాల వ్యవహారాలలో గాని పాల్గొనరాదని పరిశీలక సంఘం సూచించింది అంతేకాక ఆ అధికారి మంత్రి మండలి సమావేశాలకు అధ్యక్షత వహించరాదని కూడా పేర్కొన్నది.

బద్వేలు ఉపఎన్నిక

అధికార అభ్యర్థి వ్యతిరేకులకు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రత్యేకప్రతినిధి)

కడప, ఏప్రిల్ 15 కాంగ్రెసు అభ్యర్థి నాగిరెడ్డి సుబ్బరెడ్డిని గెల్పించి, ప్రధాని నెహ్రూకు మద్దతు నివ్వండి అని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య గార్లు బద్వేల్ నియోజవర్గం ప్రజలకు మొన్న విజ్ఞప్తి చేశారు.

క్రమశిక్షణా పరిరక్షణ అధికార అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసే కాంగ్రెసు వారుంటారని ప్రదేశ్ కాంగ్రెస్ లేదా అఖిలభారత కాంగ్రెస్ గట్టి చర్య తీసుకుంటుందని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య బహిరంగ సభలో ప్రకటించారు.

బద్వేల్ నియోజవర్గంలో కాంగ్రెసు అధ్యక్షుల రెన్నాళ్ల పర్యటన 12 వ తేదీ రాత్రికి ముగిసింది. 12 వ తేదీన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, తదితర కాంగ్రెసు వాయకులు శ్రీ సంజీవయ్య వెంట వున్నారు. కాంగ్రెసు అధ్యక్షులు యీ పర్యటనలో 15 సమావేశాల్లో ప్రసంగించారు. ప్రతిచోట వేలాదిప్రజలు పాల్గొనాయనాయుండి శ్రీ సంజీవయ్య ఉపన్యసించినారు. హరిజనులు శ్రీ సంజీవయ్య పర్యటనను తమ వందనగిగా భావించుకొన్నారు. హరిజనస్త్రీలు, హరిజన నాయకులు అత్యంత అభిమానంతో క్రైమాడ్పులతో శ్రీ సంజీవయ్యను అభినందించారు. కొన్ని చోట్ల తప్పెట్ల వాద్యాలతో శ్రీ సంజీవయ్యను ఊరేగింపుగా హరిజనవాడలకు తీసుకపోయారు. హరిజనబాలురు, యువకులు అనందోత్సాహాలతో నాట్యంచేశారు. సంజీవయ్య తమకోర్కెల చిన్నమనిభావం వేరాది హరిజనుల ముఖాలపై ప్రస్ఫుటంగా కన్పించింది.

ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థులు విజయము-చైనాదురాక్రమణ నెదుర్కోవడంలో ప్రధాని నెహ్రూకు భారతప్రజలంతా అండగా నిలచారన్న విషయాన్ని ప్రచారంచేసి నాటుటుందని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రజలకు వివరించారు.

అధికార అభ్యర్థికి వ్యతిరేకంగా, క్రమశిక్షణకు విరుద్ధంగా ఎలాంటి విధ్వంసక కార్యకలాపాలు జరిపినా అలాంటివారిపై చర్య తీసుకోబడుతుందని కడపజిల్లా కాంగ్రెసు వాదులను హెచ్చరించారు.

కాంగ్రెసు అధికార అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసే కాంగ్రెసువాదులు మాటలు అత్యపెట్టవద్దని, వారిని అసాంఘికీయులైన, బహిష్కరించబడిన కాంగ్రెసువాదులుగా చూడవలసిదని శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రజలకు విజ్ఞప్తిచేశారు. అధికార అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసేవారు నిజాయితీపరులైన కాంగ్రెసువాదులు కాదన్నారు.

పర్యటనానంతరం కాంగ్రెసు అధ్యక్షులు 'ఆంధ్రపత్రిక' విలేకరితో మాట్లాడుతూ కాంగ్రెసుపట్ల ప్రజలు చూపిన అభిమానానికి సంతృప్తిని వెల్లడించారు. ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి విజయం తథ్యమన్నారు.

ఉప ఎన్నికలో కాంగ్రెసు విజయానికై, కాంగ్రెసు వాదులంతా విభేదాలను విస్మరిచి సమైక్యంగా దృఢనిశ్చయంతో కృషిచేయవలసిందని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య విజ్ఞప్తిచేశారు.

ఉదాసీనభావాన్ని విడిచిపెట్టి, ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థినుగా ప్రచారంలో మరుకుగా పాల్గొనవలసిందని ఇంతవరకు పనిచేయని కాంగ్రెసు వాదులను శ్రీ బ్రహ్మయ్య కోరారు.

కాంగ్రెసు అభ్యర్థి నాగిరెడ్డి సుబ్బారెడ్డి కొందరు భాధ్యతాయుతులైన కాంగ్రెసు వారు ఏవిధమైన ఫిర్యాదులేకారో వారిలో కొందరు కాంగ్రెసువాదులను శ్రీ బ్రహ్మయ్య కలుసుకొన్నారు. అల్పమైన విరోధాలు వైష మ్యాలు మరచిపోయి కాంగ్రెసు విజయానికై కృషి చేయవలసిన అవసరతను వారికి వివరించారు.

బద్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థులు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు వర్యులతో-శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి అంగీ ప్రజలకు ముఖ్యంగా పేదవర్గాల ప్రజలకు అత్యంత ఆదరాభిమానాలున్నాయని తేటతెల్లమయింది. శ్రీ సుబ్బారెడ్డి గెలుపు తథ్యమనీ, అయితే ఎక్కువ వోట్లు పోయేట్లు చూడటమే ప్రధానకర్తవ్యం అని స్థానిక కాంగ్రెసు నాయకులు 'ఆంధ్రపత్రిక' విలేకరితో చెప్పారు.

బళ్ళారిజిల్లా అభ్యర్థుడు శ్రీ పి. బసిరెడ్డి నాయకత్వాన జిల్లా కాంగ్రెసు నాయకులు శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి విజయానికై అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు.

ద్రవిడ్‌చే రాజీనామా ఉపసంహృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: మధ్య ప్రదేశ్ కార్మికమంత్రి శ్రీ వి. వి. ద్రవిడ్ తమ రాజీనామా పత్రాన్ని ఉపసంహరించుకున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ మండలోయి అభ్యర్థనను పురస్కరించుకొని తాను తుపని చేసినట్లు ఆయన నేడు ఎత్తిక విలేకరులకు తెలియజేశారు.

కాంగ్రెస్ అధిష్టానవర్గంగూడా ఆయన్ను రాజీనామాను ఉపసంహరించుకోవలసిందిగా కోరింది.

శ్రీ ద్రవిడ్, నేడు తిరిగి పనిలో ప్రవేశించేముందు ముఖ్యమంత్రితోను, గవర్నర్‌తోను మంతనాలు జరిపారు.

నృత్యనాటిక

'నౌకా చరిత్రం'

మద్రాసులో భరతనాట్యాలయ ప్రదర్శనం

త్యాగరాజస్వామి విరచితమైన "నౌకా చరితం" సంగీత నాటకాన్ని శ్రీమతి కమల, ఆమె బృందం ఈ 12, 13 తేదీలలో రాజా అన్నామలై మండపంలో భరతనాట్య సంప్రదాయానుగుణమైన నృత్య నాటికగా ప్రదర్శించారు. సంగీత, నాట్యసమ్మిశ్రితమైన ఈ ప్రదర్శనలు నవిశులకు సుహృదానందం చేకూర్చినవి.

భరత నాట్యానికి శ్రీమతి కమల గత 25 సంవత్సరాలుగా చేస్తున్న సేవను పురస్కరించుకుని ఏర్పాటైన రజితోత్సవాల సందర్భంలో భరత నాట్యాలయంవారు ఈ నృత్య నాటికను ప్రదర్శించారు. మొదటిరోజు ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పిలం సంజీవరెడ్డి, రెండవ రోజు ప్రదర్శనకు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ అధ్యక్షత వహించారు. మద్రాసు సంగీత కళాశాల ప్రధానాధ్యాపకుడు ప్రొఫెసర్ పి. పాంబమూర్తి, పలువురు భరత ప్రముఖులు వచ్చారు. శ్రీమతి స్నేహలత సభికులకు స్వాగతం చెప్పారు.

కర్నాటక సంగీతంలో యక్షగానాలు రచించిన మహనీయులలో శ్రీ త్యాగరాజ స్వామి అగ్రగణ్యుడు. ఆయన రచించిన "భక్తిరక్షక విజయం", "నౌకా చరితం" వాటి కవేసాటి త్యాగరాజ స్వామికి వీరవాసుదేవుని భాగవతంమీద అపారమైన అభిమానం ఉండేది. ఈ యక్షగానాలలో దాని ముద్ర కనిపిస్తుంది.

"నౌకా చరితం" వీనుల విందైన సంగీతం, చక్కని కవితం యక్షగానం. ఇది వృత్తం బాలకృష్ణునకు, గోపికలకు సంబంధించిన నట్టిది. ఇందులో మహత్తరమైన ప్రబోధం ఉంది. జీవాత్మకు అహంకారం బలిసినప్పుడు పరమాత్మకు దూరం అవుతుంది. మళ్లీ ఆ జీవాత్మను ఋజు మార్గంలో పెట్టేందుకు పరమాత్మకొన్ని పరీక్షలు కల్పిస్తాడు. వీటి ఫలితంగా జీవాత్మ తన అల్పత్వాన్ని గ్రహిస్తుంది.

కృష్ణుడు, గోపికలతో కలిసి యమునా నదిలో నౌకా విహారానికి వెళ్లినప్పుడు గోపికల అహంకారాన్ని అతడు ఎలా అణచివేసి నౌకా చరితం వివరిస్తున్నది.

ఒకనాటి సాయంత్రం గోపికలకు బాలకృష్ణుని మోహన మురళీరవం వినిపిస్తుంది. వారు అతణ్ణి వెతకి కనుగొంటారు. మహదానందంతో అతనిని చుట్టుముట్టి, సంగీత నాట్యాలతో యమునానది ఒడ్డుకు దారి తీస్తారు. అక్కడ వారికొక నౌక కనిపిస్తుంది. ఆ వెన్నెలరాత్రిలో నౌకా విహారం చెయ్యాలని ఉబలాట పడుతారు. చిన్నికృష్ణుడు వారి భావం గ్రహించి, తాను వారివెంట వస్తానంటాడు. నౌక వదిలి ప్రయాణం చేస్తూంటుంది. గోపికలు కృష్ణుని చుట్టూ చేరి తన్మయత్వంతో నాట్యం చేస్తూంటారు. ఇదిలివరు కృష్ణుడు తమలోనే ఉంటున్నాడనుకొనే విధంగా అతడు వారికి అన్ని రూపాలలో అగుపిస్తాడు. ఈ దృశ్యంచూచి దేవతలు పుష్పవర్షం కురిపిస్తారు.

గోపికల అనందోత్సాహాలను చూచి బాలకృష్ణుడు వారి అందచందాలను ప్రస్తుతిస్తాడు. అహాయకురాండ్రైన గోపికలు అతడి అంతర్యం గ్రహించలేక, సౌందర్య గర్వంతో విర్రవీగారు. అంతటితో కథ అడ్డం తిరుగుతుంది. గోపికల గర్వం అణచడానికి కృష్ణుడు భయంకరమైన గాలివాన సృష్టిస్తాడు. మెరుపులు, ఉరుములతో కుంభవర్షంగా వర్షం కురుస్తుంది. నౌకలో నీరు చొచ్చుకొని మునిగింది. చుట్టూ అంతటా గాఢాంధకారం వ్యాపించి ఉంటుంది. అట్టి స్థితిలో గోపికలు భయకంపితులై, తన సర్వస్వం అర్పించి చిన్నికృష్ణుని శరణు వేడుకుంటారు.

బాల కృష్ణుడు సర్వసాక్షుని మందరిలపులతో గోపికలను ఇంకా కించపరుస్తాడు. నౌకలో ఏర్పడిన రంధ్రాన్ని తమ వస్త్రాలతో పూడ్చాలని వారికి సూచిస్తాడు. ఆ నిస్సహాయ స్థితిలో గోపికలు అతడు చెప్పినట్లల్లా చేస్తారు. వారి వస్త్రాలు ప్రవాహంలో కొట్టుకు పోతాయి. నౌక మునగటానికి సిద్ధంగా ఉంటుంది. గోపికలు చిన్ని కృష్ణుని తమ చేతులమీద ఎత్తి పట్టుకుని, భక్తిశ్రద్ధలతో భగవంతుణ్ణి ప్రార్థిస్తారు. కృష్ణుడు వారికి తన దివ్యరూపంచూపి, అభయం ఇస్తాడు. గాలివాన సద్దుకుంటుంది. గోపికలు తిరిగి తమవస్త్రాలు పొందగలుగుతారు. ఆనందోత్సాహాలు వెల్లివిరియగా వారు ఇళ్లకు బయలుదేరుతారు.

ఈ యక్షగానాన్ని కవ్వాల పండువైన నృత్యనాటికగా ప్రదర్శించటంలో శ్రీమతి కమలకు ముఖ్యంగా ఆమె సోదర

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జనరల్ ఎస్. ఎం. శ్రీ నగేష్ యీ నెల 11 న హైదరాబాద్‌లో హోంగార్డ్సుదళ సంస్థకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా హోంగార్డుల విధులను పదర్శనాత్మకంగా తెలియజేశారు.

అమెరికా, బ్రిటన్‌లనుంచి దీర్ఘకాల సైనికసహాయం

భారత్ ఆశలు ఫలించే అవకాశంలేదని ప్రముఖ అమెరికన్ పత్రిక ప్రతినిధి వెల్లడి

వాషింగ్టన్, ఏప్రిల్ 14 :

ఆధునిక వైమానిక రక్షణను సమకూర్చుకొనటంలో అమెరికా బ్రిటన్లనుంచి దీర్ఘకాల విస్తృత సహాయం విషయమై వాగ్దానం లభించగలదనే భారతదేశపు ఆశలు ఇంతలో ఫలించబోవటంలేదని 'వాషింగ్టన్ పోస్ట్' సైనిక విలేఖరి వ్రాశారు.

అమెరికానుంచి శబ్దవేగాన్ని అధిగమించే ఫైటర్ విమానాలుగానీ, అధిగమించని ఫైటర్ విమానాలుగానీ సరఫరా అయేమాట ప్రస్తుతానికిలేదు.

లండన్‌లో అలోచించబడింది 'భారతవైమానిక వ్యవస్థకు సంబంధించినంతవరకూ' స్వల్పకాల అవసరాలు మాత్రమే. అంటే ఖర్చుకు అదేశాసికగిల విమానదళాన్ని, పరిమితమైన ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు వీలుగా బలిష్ఠం చేయటం.

భారతదేశపు విమానదళం చాలా వరకు బ్రిటన్ నిర్మించినట్టిదే కనుక, స్వల్పకాల అవసరాలు తీర్చటం అంటే, అదనంగా మరికొన్ని హంటర్ ఫైటర్‌లను సప్లయిచేయటం, ఖర్చుకు వున్న విమానాలకు కావలిసిన స్పేర్‌పార్టులను పంపటం, అమెరికన్ స్కైహైండర్ వంటి రాకెట్లనూ, అదనపు రాడార్లనూ ఇవ్వటం మాత్రమే అవుతుంది.

బ్రిటన్ అమెరికాల సమష్టి వైమానిక బృందం తెలిపిదేమిటంటే, శబ్దవేగాన్ని అధిగమించలేని భారత ఫైటర్ విమానాలకు పెడ్‌విండర్ రకం రాకెట్లనూ, అదనపు ఎలెక్ట్రానిక్ పరికరాలను సమర్పిస్తే అవి చైనాకు ఐ.ఎల్.—28 జెట్ బాంబర్లకూ, ఎం. జి. 19 జెట్ ఫైటర్‌కూ వ్యతిరేకంగా బాగా పనిచేయగలవని.

ఆ విధంగావుండే భారత విమానదళానికి అండగా శబ్దవేగాన్ని మించగల అమెరికన్, బ్రిటిష్ ఫైటర్లు వుండవన్న. ముందుగానే అగుపర్చాట్లుచేసి, అవి పరం ఏర్పడినప్పుడు వీటిని అక్కడికి పంపవన్న.

సమష్టి బృందం సిఫార్సుచేసిన స్వల్పకాల కార్యక్రమంలో భారతదేశానికి ఇప్పుడు వున్న సి-119 ఫ్లయింగ్ బాక్స్‌కార్ రవాణా విమానాలను అభివృద్ధి చేయటంకూడావుంది.

రక్షణఉత్పత్తికి చేయవలసిన సహాయం సందర్భంలో అమెరికా ప్రస్తుతం స్వల్పకాలపరాలనే గమనిస్తున్నది.

అయితే నీటిలో దోకేకూడా, భారతదేశం తన యుద్ధ బలగాలను ఆధునిక పద్ధతులలో పునర్నిర్మించుకొనటానికి, అవసరమైతే, అమెరికా సహాయపడటం అర్థం చెప్పుకోదు. కాని భారతదేశానికి ఇంకేమాత్రం ఆయుధాలు ఇచ్చినా పాకిస్తాన్‌ను ఇంకా రెచ్చగొడుతుంది.

ఈ స్వల్పకాల సహాయం కార్యక్రమం కూడా, కాశ్మీర్ సమస్య పరిష్కారం కాగలదన్న ఆశనుకలిగించే కొన్ని ప్రతిపాదనలను చేటి నైనా ప్రధానినైనా చూపించిలేగాని, అమెరికా ఆమోదం పొందకపోవచ్చు, అని ఆ విలేఖరి వ్రాశాడు.

ఉపఖండం రక్షణదృష్ట్యా భారత్‌కు సహాయం

భారతదేశానికి సైనికసహాయం చేయటమనేది ఆసియా ఉపఖండం అంతటిభద్రతకు అవసరమైన చర్యదృష్ట్యా పరిశీలించబడుతున్నదని అమెరికా రక్షణమంత్రి రాబర్ట్ మెక్‌నమారా గత సోమవారంనాడు అన్నారు.

కాంగ్రెస్ విదేశ వ్యవహారాల సంఘం ముందు ఇతరదేశాలకు ఇచ్చే సహాయంగురించి మాట్లాడుతూ శ్రీ మెక్‌నమారా ఇట్లా అన్నారు! భారతదేశానికి ఒకముప్పుచేసే సైనికసహాయం గురించి రక్షణశాఖ, తదితర ప్రభుత్వసంస్థలూ ప్రస్తుతం పరిశీలిస్తున్నాయి. సైనిక అవసరాలు, అదనపుసహాయాన్ని విని కొనగలిగు కొనటానికి భారతదేశానికిగల సామర్థ్యం అసియా ఉపఖండం అంతటికీ సంబంధించిన భద్రతా చర్యదృష్ట్యా అంచనా వేయబడుతున్నాయి.

రాజకీయ, ఆర్థిక అంశాలూ, భారతదేశం సంబంధించిన వేరొక్కటి భారంసాలిసిన ప్రత్యేక పరిష్కారానికి తోడ్పడుతుందా ఉపఖండం అభివృద్ధిపై తీసుకుంటుంటం అన్నవి బాగా ఆలోచించే అధ్యక్షునికి తుదిసిఫార్సులు చేయబడతాయి.

శ్రీ ఆలపాటికి మేయరు సానుభూతి

హైదరాబాద్, ఏప్రిల్ 13: ఏకైక పుత్రుని కోల్పోయి విధానపరిషత్సభ్యులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యకు సానుభూతి తెలియజేస్తూ హైదరాబాద్ మేయరు శ్రీమతి కుముదినీదేవి ఒక సందేశము పంపారు.

రాకెట్లతోసహా మిగ్‌ల తయారు

రఘురామయ్య వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: మిగ్ విమానాల తయారీ విషయంలో రష్యాతో చేసుకొన్న ఒప్పందం విమానాలను వాటి ఆయుధాలతో సహా తయారు చేయటానికి సంబంధించినట్టిదని రక్షణ ఉత్పత్తిమంత్రి కె. రఘురామయ్య నేడు లోక్‌సభలో తెలిపారు.

మనదేశంలో రాకెట్ల తయారీకి రష్యా సహాయంచేకరిస్తున్నారా అని శ్రీ యాజ్ఞిక్ వేసిన ప్రశ్నకు జవాబుగా శ్రీ రఘురామయ్య ఈ సంగతి చెప్పారు.

విమానాలను నిర్మించే చోటనే రాకెట్లు కూడా తయారవుతాయా అనీ, అవి ఎంత తొందరగా తయారవుతాయనీ అడగగా, అదంతా ఆలోచనలో వున్నదని మంత్రి అన్నారు.

ఘూర్ఖాలరిక్షాకూలీ మెంటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: భారతసైన్యంలో ఘూర్ఖాలు పనిచేయకుండా రిక్షాకూలీ చేయబడుతున్నట్లు ఉపరక్షణమంత్రి శ్రీ డి. ఆర్. భవన్, శ్రీ ఇంద్రజిత్ గుప్తాకు సమాధానంగా చెప్పారు.

నిత్యావసర వస్తువులపై ఎక్సైజ్ పన్ను రద్దుచేయాలి

హిందూ మజ్దూర్ సభ విజ్ఞప్తి: నిర్బంధ పొదుపు పథకం ఉపసంహరించుకోవాలని సూచన

దాల్మియానగర్, ఏప్రిల్ 14. వ్యవస్థాయిత వర్గాల వారి భారం తగ్గించే నిమిత్తం నిర్బంధ పొదుపు పథకాన్ని రద్దు చేసి, అదాయపు పన్ను విధానాన్ని సవరించాలని నేడు ఇక్కడి సమావేశమైన అఖిల భారత హిందూ మజ్దూర్ సభ 11 వ వార్షిక మహాసభ విజ్ఞప్తిచేసింది.

మహాసభ మూడురోజులపాటు కొనసాగిన కిరోసిన్‌మీద, తదితర నిత్యావసర వస్తువులమీద విధించబడిన ఎక్సైజ్ పన్నులు రద్దు చెయ్యాలని కూడా మహాసభ కోరింది.

సభ అధ్యక్షుడు శ్రీ పి. ఎస్ చిన్నాదురై అధ్యక్షత వహించారు.

ధరవరల పెరుగుదలకు ప్రభుత్వ పన్ను విధానమే చాలావరకూ కారణమని మహాసభ ఆరోపించింది. 1963-64 పన్ను సవరింపులు వ్యాయసమ్మతమైనవిగా లేవనీ, వీటివల్ల పేద ప్రజానీకంమీద, కార్మికవర్గంమీద సహేతుకమైన భారంపడుతుందనీ పేర్కొన్నది.

ప్రభుత్వం ధరలను నిలకడగా ఉంచలేక పోయినందువల్ల, వేతన వ్యవస్థమీద, పారిశ్రామిక కొంతి, ఉత్పత్తులమీద దాని ప్రభావం ఉంటుందని తెలియజేసింది.

ప్రభుత్వరంగం, కార్మిక విధానంలో చేసిన పొరపాట్లు, పట్టు తీవ్రతనను తెల్పుతూ మహాసభ మరొక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ పొరపాట్లు చాలాలా ప్రభుత్వరంగంలో పని చేస్తూ కార్మికులలో నైరాశ్యం, అసంతృప్తి ప్రబలుతున్నాయని పేర్కొనింది.

పనివారికి ఉద్యోగ రక్షణ కల్పించాలనీ, పరిశ్రమల కార్మికుల గృహనిర్మాణ పథకాలను తగినంత శ్రద్ధచూపాలనీ, పారిశ్రామిక తీర్మానాలను, తదితర శాంతిపూర్వక తీర్మానాలను చ. తప్పకుండా అమలుజరపాలనీ కోరుతూ మహాసభ మరో మూడు తీర్మానాలను ఆమోదించింది.

అత్యవసర పరిస్థితిని గూర్చి ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ, "చైనాను భారతదేశానికి శత్రువుగా పరిగణించి, తదనుగుణంగా" తీసుకోవాలని మహాసభ భారత ప్రభుత్వాన్ని అర్థించింది.

కార్మికుల సహకారంతో రక్షణ పథకాలను కట్టుదిట్టంగా అమలు చేయాలనీ, రక్షణభారాన్ని అన్ని వర్గాల ప్రజలకు వారి తాహతునుబట్టి పంచాలనీ కూడా విజ్ఞప్తిచేసింది.

అత్యవసర పరిస్థితి ప్రజలకు తెలియజెప్పి, వారిలో కార్యదీక్ష పెంపొందించేందుకు, శ్రమ స్థాయిలలో అవసరాలను తగ్గించి, పొదుపు చెయ్యటం అవసరమని మహాసభ సూచించింది. ప్రభుత్వవ్యాపారరంగాలు రెండిటిలోనూ క్రమశిక్షణా నియమావళిని, పారిశ్రామిక ఒప్పందం తీర్మానాన్ని ఆయాసంస్థలు సవ్యంగా పాటించటం అవసరమని నొక్కిచెప్పింది.

దేశానికి చైనాతో ఎడతెగని ఇక్కట్లు ఉండనే ఉన్నదన్న విషయాన్ని విస్మరించరాదని మహాసభ తన అనుబంధ కార్మికసంఘాలకు విజ్ఞప్తి చేసింది. ఈ కారణంగా పారిశ్రామిక ఒప్పందాన్ని తు. చ. తప్పకుండా పాటించాలని సూచిస్తూ ప్రభుత్వ విధానంవల్లగాని యజమానుల వైఖరివల్లగాని నైరాశ్యంపొంది విధానాల రెచ్చగొట్టబడరాదని పేర్కొన్నది.

పత్రికా రచయితలకోసం రెండవ వేతన నిర్ణయసంఘం వెంటనే ఏర్పాటుచెయ్యాలని కోరుతూ మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పత్రికా పరిశ్రమలో మిగతాఅన్నివర్గాల కార్మికులకోసం మరొక వేతన నిర్ణయసంఘం నెలకొల్పాలనికూడా సూచించారు.

హిందూమజ్దూర్‌సభ నూతన కార్యవర్గానికి దిగువనఖ్యులు ఎన్నికయ్యారు: ప్రయుతుల బి. సిన్హా (అధ్యక్షుడు). పి. ఎస్. చిన్నాదురై, దీలిప్ సేన్, బి. ఎస్. మహదేవ్‌సింగ్, ఎస్. సి. ఎ ధోనిపిళ్లే: కుమారి కమలేన్ కౌర్ (ఉపాధ్యక్షులు), మహావీర్ (సహాయ కార్యదర్శి), రన్ దేశాయ్, సంతోష్ బెనర్జీ (కార్యదర్శులు) మరో 17 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

సైనికకూటాలలో భారత్ చేరివుంటే :

'భారత్-చైనా పోరాటము ప్రపంచయుద్ధమయ్యేదే'

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య అభిభాషణ : తటస్థ ప్రాశస్త్య వివరణ

(స్వకీయ విలేఖరి) ఏలూరు, ఏప్రిల్ 15 :

"మన ప్రభుత్వము అనుసరిస్తున్న తటస్థ విధానము ఇటీవలి క్లిష్ట పరిస్థితి పరీక్షకు నిలిచి నెగ్గింది తటస్థ విధానావలంబనకు మారుగా మనము ఏదో ఒక కూటమిలో చేరివుంటే భారత్ - చైనా పోరాటము - మొత్తంమీద ప్రపంచానికే వినాశకరమైన అణ్వాయుధాల వినియోగంతో కూడుకున్న, సమగ్రమైన ప్రపంచయుద్ధంగా పరిణమించి వుండేది." అని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య మొన్న యిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో చెప్పారు.

ప్రొ. కృష్ణా మా టాకీసుహాలులో జరిగిన సభా సమావేశంలో మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య ఇలా అన్నారు: భారత ప్రభుత్వం అలీనత విధానాన్ని అనుసరించడం ద్వారా ప్రపంచశాంతిని పరిరక్షించటంలో నిర్మాణాత్మకమైన పాత్రను నిర్వహించింది.

కాంగ్రెసు కార్యకర్త లందరికీ శిక్షణనిచ్చేందుకు కాంగ్రెసు సంఘాలు ప్రతి 6 నెలలకు శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయాలి ప్రజల సమస్యలన్నిటిని వారికి తెలియచెప్పి, గ్రామీణ ప్రాంతాల్లో వారు సమర నీయంగా పనిచేసేటట్టు చూడాలి దేశంలోని కాంగ్రెసు కార్యకర్తలకు, విద్యార్థులకు స్వచ్ఛంద సేవాదళాలకు కాంగ్రెసు అభిమానవర్గాలకు ఖచ్చితమైన కొన్ని కార్యక్రమాల నిబంధనలు. ఈకార్యక్రమాల అమలు జరుపబడేటట్లు చూడాలి. దేశము ఎదుర్కొంటున్న ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో ప్రజలను విద్యుక్త ధర్మాలకట్టుగా నేర్పుడంలో కాంగ్రెసు కార్యకర్తలు ప్రేరేపకులుగా పనిచేయాలి.

ఇతర రాజకీయ పార్టీలతో కలసి రక్షణ కమిటీకి ప్రచారం చేయడం ఆచరణలో సాధ్యం కాదు సమిష్టి ఆధ్యర్థాన సమావేశాలు జరిగినప్పుడు ముందరివక్తలు ఆ అవకాశాలను కాంగ్రెసు పార్టీని విమర్శించేందుకు సాధనంగా వినియోగించుకున్నాయి కనుక వీటి తుదిచేట్లుగా రక్షణకు పనిగురించి ఆపార్టీలవారు మాట్లాడారు. కాంగ్రెసు ఆధ్వర్యంలో జరిగే అలాంటి సమావేశాల్లో మాత్రమే కాంగ్రెసువాదులు పాల్గొనాలి. వీపార్టీ వారోకార్యక్రమాన్ని సమర్థించరాదనే ఖచ్చితమైన అభిప్రాయమూనికి రావడము చాలా అంటి సంయుక్త సమావేశాలు రక్షణకనికి ముఖ్యం అలా లేకపోయిన కాంగ్రెసు మాత్రం ఆ సమావేశాలలో పాల్గొనరాదు."

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య, కేంద్ర రక్షణశాఖ ఉపమంత్రి, కొత్త రఘురామయ్య, ప్రదేశ్‌కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు, శ్రీ పల్లారి బసవరాజగార్లు పశ్చిమ గోదావరి జిల్లాలో 2 రోజులపాటు పర్యటించే నిమిత్తము వెళ్ళుచుండగా యిక్కడకువచ్చారు. రైల్వే స్టేషన్‌లో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య (ప్రభుత్వులకు శిక్షణతులు లయారి వారిపేరు (జిల్లా పరిషత్ అధ్యక్షుడు), జి. ఆర్. కరియర్ (కలెక్టరు) వెంకట్రామణారెడ్డి (పోలీసు సూపరింటెండెంట్), ఎస్ సూర్యనారాయణ (సివిల్ సర్జన్), పి. పాపయ్య, సూర్యరాజు, ఎం పాలకృష్ణప్రసాద్, అర్. పిసిపాటి, పి. శేషారావు, టి. ఎస్. సుబ్రహ్మణ్యం, టి. పీరిభదరావు, కాకాని వెంకటరత్నం, జి. గంగరాజు, మూలి వెంకటనారాయణ, బి. భీమేశ్వరరావు, వి. వెంకటనారాయణ, ఇ. వెంకట్రామయ్య, ఎం సీతారామదాస్, వి. బంగారయ్య, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, గరిపాటి చిన్నకనకయ్య, మూగంటి ఆంజనేయులు, ఎం. వెంకట్రామయ్యగార్లు స్వాగతమిచ్చారు.

పౌరసన్మానం

శ్రీ సంజీవయ్య, శ్రీ కె. రఘురామయ్య మొదలైన పురపాలకసంఘం కార్యాలయానికి కారులో వెళ్ళారు. అక్కడ పురపాలకసంఘాధ్యక్షుడు శ్రీ ఎన్ రాజనారాయణ స్వాగతమిచ్చి పౌరసన్మానపత్రాలను అందించారు. కాంగ్రెసు అధ్యక్షులకు, కేంద్ర ఉపమంత్రికి పత్రం అర్పించారు.

సన్మానపత్రానికి సమాధానమిస్తూ, శ్రీ సంజీవయ్య ఇలా అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ మినహా పెద్ద పెద్ద పట్టణాలు లేవు. జిల్లా కేంద్రాలుగల పట్టణాలనుమినహాంచి పట్టణ పాలనాసజలము. పరిశ్రమల అభివృద్ధితో పట్టణాలపాలన అభివృద్ధి సంబంధిని ఆంధ్రులు సంబంధి చినట్ట పరకు "ఎప్పుడు ఈ రాష్ట్రము పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది?" అన్నదే విచికిత్సాంశము. పట్టణాల అభివృద్ధి పథకాలన్నిటి పురపాలకసంఘం ఆధ్వర్యము క్రిందకు తీసుకోవాలి. పట్టణాలలోని పేదతరగతి ప్రజల ఆదాయాలు పెంచేందుకు పేదప్రజలు ఎదుర్కొనవలసివచ్చే సాంఘిక అవరోధాలను నిర్మూలించేందుకు పథకాలను పురపాలక సంఘాలు రూపొందించాలి."

శ్రీ రఘురామయ్య సన్మానానికి సమాధానమిస్తూ, శత్రువుతో పోరాటానికి ప్రజల నమ్మకభావము; దృఢనిశ్చయము ముఖ్యమని చైనామళ్లీ దాడిచేస్తే ఆ దాడిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వము తీసుకోవలసి మందు జాగ్రత్తలన్నీ తీసుకుంటున్నదని చెప్పారు ప్రతిశక్తి తనచేయి న్న పని రెట్టింపు కృషిచేసి, దేశాన్ని పటిష్ఠవంతంగా చేసేందుకు తోడ్పడుతుందన్నారు.

ఆ తరువాత శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్య కాంగ్రెసు కార్యకర్తల సమావేశానికి వెళ్ళారు. అక్కడ వారికి శ్రీ ఈదర వెంకట్రామయ్య స్వాగతమిచ్చారు. కాంగ్రెసు సంఘాల, తదితర సంస్థల తరఫున ఉయూరు శ్రీ సంజీవయ్యకు, శ్రీ రఘురామయ్యకు పూలమాలల వేసి గౌరవించారు. స్వాగతపత్రాలు సమర్పించారు.

గూడా చర్చించారు.

ఇంతకుముందు జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో సోవియట్ ప్రాపంచ్యాన్ని మాట్లాడుతూ భారతీయుల జీవనవిధానాన్ని రక్షణగా అనగా పాడు చేసుకోటానికి వీలుగా రక్షణ శాస్త్రజ్ఞుల సహాయంతో భారతదేశం పరిశోధక కేంద్రాలను స్థాపించవచ్చునని సూచించారు.

దేశరక్షణకు రైతుల కృషి

ఆర్థికమంత్రి ప్రశంస

హైదరాబాద్, ఏప్రిల్ 15: చైనావారి దురాక్రమణ జరిగినప్పుడు దేశము యొక్క రక్షణ శక్తిని పెంపొందించుటకు చేసిన కృషికి ప్రదర్శించిన దేశభక్తికి రైతులను ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అభినందించారు.

మొన్న 12న సంగారెడ్డిలో ఆర్థికమంత్రి మంజీరా పాలకట్టు క్రింద మునిగిపోయే భూమికి పరిహారముగా చెల్లించిన మొత్తము 9 లక్షలకు జాతీయరుణపత్రాలను రైతులకు పంచిపెట్టారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. వాయి పుల్పవానికి అధ్యక్షత వహించారు.

"ఈ చర్యవలన, కష్టార్జితమైన స్వాతంత్ర్యమును, సరిహద్దులను రక్షించుకొనుటలో రైతులకు గల శ్రద్ధ, పట్టుదల వ్యక్తమవుతున్నాయని" మంత్రి చెప్పారు.

"ఏడేళ్ళ గా స్వతంత్ర భారత్ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఫలితముగా ప్రజలలో చైతన్యము ఎక్కువ అయింది. జీవన పరిస్థితులను చక్కబరచుకోవాలనే కోర్కె ప్రబలమైంది. ఈ కోర్కెనుబట్టే అభివృద్ధి ప్రగతి పుడుతుంది." అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

బాలికల పాఠశాలనిమిత్తము చేయగల్గిందంతా చేస్తామని హామీ ఇచ్చారు.

మునిసిపలు అధ్యక్షుడు శ్రీ ఆగమయ్య స్వాగతము చెప్పారు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన జిల్లా అయినా అధికార, అనధికారుల మధ్య సహకారము ఫలితముగా మెదక్ నుండి రక్షణనిధి కేటాయించినంత మొత్తము సమకూరు అయిందని అన్నారు.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ బాగారెడ్డి జిల్లా అవసరాలుగూర్చి ప్రత్యేకమైన నక్షత్రపత్రాలు వేయాలని కోరారు.

మైనరు, మధ్యరకము ప్రాజెక్టుల నిర్మాణానికి గ్రాంటులను ఎక్కువ చేయాలని, సేవరూపు ప్రాజెక్టులు జరుగుతూ మంజీరామీద గూరు ప్రాజెక్టు (మధ్యరకము) మంజూరుచేయవలసిందిగా శ్రీ బాగారెడ్డి అభ్యర్థించారు.

జిల్లాకలెక్టరు శ్రీ సి. యస్. శాస్త్రి మాట్లాడుతూ తూర్పుజిల్లాలో ప్రతి కిర్షకుడు సగటున సగటున కలపి (233)తక్కువగా 175 వుందని, జిల్లాలో అభివృద్ధి అవకాశాలు పుష్కలంగా వున్నాయన్నారు.

ప్రభుత్వప్రధాన కార్యదర్శి శ్రీ పాయి భూమిలేనివున్న రైతులను ఆదుకోవలసిందిగా రాష్ట్ర డిప్యూటీ కలెక్టరు శ్రీ పరీర్ అన్వారీ దన సమర్పణ చేశారు.

సర్దార్ మహల్ కొనుగోలుకు రు 2,14,000 మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 9 హైదరాబాదు నిజాంకు చెందిన 'సర్దార్ మహల్'ను కొనటంలో కార్పొరేషన్‌కు తన కార్యాలయాలలో కొంతమేర, సర్కిల్ ఆఫీసును ఏర్పాటుచేయటానికి సరిపోతుందని చక్కని భవనం లభ్యమవుతుందని స్థాయీసంఘం ఇటీవల సమావేశపై 'సర్దార్ మహల్' ను కొనటానికి రు 2,14,000 లను మంజూరుచేసింది

మొదట కార్పొరేషన్ నేలంపాటలో ఇంకా కన్నా తక్కువ ధరకు ఈ భవనాన్ని కొనదగినదనగా సజాయి అంగీకరించలేదు

తర్వాత సేయర్ కుమ్మరిదిరేపే తదితరులు ఈ విషయాన్ని పరిశీలించి ధరను రు రక్షణకు పైగా పెంచారు.

కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాలను నెక్లెస్ రోడ్డుకు కార్పొరేషన్ ఫోర్ట్‌బాగ్, ఫతేమైదాన్, లో పెద్ద భవనాన్ని నిర్మించేందుకు పథకాల రచనను పూర్తి చేస్తున్నదని తెలుస్తున్నది.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, ఏప్రిల్ 13: ప్రభుత్వమునకు సెక్రటరీ శ్రీ ఎస్ ఏ. అయ్యంగార్ ఐ. సి. ఎస్. రివిన్యూబోర్డు మొదట సభ్యులుగా పనిచేస్తారు.

శ్రీ కె. వి. వేమారెడ్డి న్యాయవాది: అనంతపురంజిల్లాలో శ్రీ జి. వెంకటరెడ్డి బదులు మూడు సంవత్సరాలపాటు పబ్లిక్ ప్రాసిక్యూటరుగా నియమించారు.

శ్రీ జి. వి. లక్ష్మణరావును రెండవసారి మార్చి 22 నుండి మూడు సంవత్సరాలవరకు శ్రీకాకుళం జిల్లాలో ప్రభుత్వ న్యాయవాదిగా నియమించారు.

శ్రీ ఎ. రాజశేఖరరావును శ్రీ వి. రమణయ్యస్థానే విజయవాడలోని మూడు అసిస్టెంటు సెషన్సు జడ్జీల కోర్టులకు మూడు సంవత్సరాలపాటు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరుగా నియమించారు.

ప్రభుత్వ జాయింటు కార్యదర్శి, ప్రధాన సహకార కోర్టు శ్రీ కె. సుబ్బారావు నిన్న శ్రీ సయ్యద్ ఆలీముండి వాణిజ్య పరిశ్రమలశాఖ కార్యదర్శిగా చార్జీ తీసుకున్నారు.

శ్రీ సయ్యద్ ఆలీ రివిన్యూబోర్డు సభ్యులుగా నియమించబడ్డారు. శ్రీ సుబ్బారావు ప్రధాన నిన్నికోర్టుగా కూడా పనిచేస్తారు.

కేంద్రప్రాజెక్టులు ఆంధ్రరు అన్యాయం

కేంద్రప్రభుత్వంపై ముఖ్యమంత్రి ఆరోపణ

హైదరాబాదు, ఏప్రిల్ 15: పరిశ్రమల విషయంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడివున్నదనే విషయాన్ని దీనంతా గుర్తించిన వన్నటికీ ఆంధ్రప్రదేశ్ పరిపాలన కేంద్రప్రాజెక్టులను కేంద్రం మంజూరుచేయుటలేకపోయిందని ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి ఆరోపించారు.

ప్రభుత్వ మాసపత్రిక 'ఆంధ్రప్రదేశ్'లో వ్రాస్తూవారు ఈ విషయాన్ని తాను ఆర్థికాభివృద్ధి సంబంధ సమావేశమైనప్పుడల్లా కేంద్రమంత్రులతో చర్చలు జరిపినప్పుడల్లా నొక్కివక్కాణించామని అంధ్రప్రదేశ్‌లో 9 కేంద్ర ప్రాజెక్టులను పెంకోల్పవలసిందిగా గట్టిగా పట్టుబట్టామని కాని అందులో రెండింటినిమాత్రమే కేంద్రం మంజూరు చేసిందని వారు తెల్పారు. ఆ ప్రాజెక్టులు (1) సింథటిక్ రబ్బరు ఫ్యాక్టరీ (2) భారీ విద్యుత్పరికరాల ప్రాజెక్టు (3) భారీ యంత్రపరికరాల ప్రాజెక్టు (4) భారీరేకులు పాత్రల ప్రాజెక్టు (5) కొలతల పరికరాల ప్రాజెక్టు (6) భారీ చక్రాల ప్రాజెక్టు (7) హిందూస్థాన్ యంత్రపరికరాలఫ్యాక్టరీ విభాగం (8) భారీ మర్రైన్ డీసెల్ ఇంజిన్ ప్రాజెక్టు (9) చిన్నకార్ల ప్రాజెక్టు. వీటిలో మొదటి రెండింటిమాత్రం కేంద్రం అనుమతించింది.

ప్రయోజనాలు పెట్టుబడికి రాష్ట్రప్రభుత్వం సౌకర్యాలను అందజేయటానికి సిద్ధంగా ఉన్నదని కాని తగుమొత్తంలో ప్రయోజనాలు పెట్టుబడి రాలేదని అందువల్ల స్థానిక ప్రజలే ఇందుకు సహకరించాలని వారు వ్రాశారు. రాష్ట్రంలో పెద్దపరిశ్రమలనూ స్థాపించగల లక్ష్యాధికారులు ఆనేకు లున్నారని తాము గొప్పలు చెప్పుకోవటంలేదని కాని లఘుపరిశ్రమలు, మీడియం పరిశ్రమలను స్థాపించటానికి తగుసంపద కావాలన్నారని ఉరికి రాష్ట్రప్రభుత్వం స్థలసేకరణ, జల, విద్యుత్‌సదుపాయాలవంటి సదుపాయాలను కల్పిస్తున్నదని ముఖ్యమంత్రి తెల్పారు. కొత్త పారిశ్రామికఫ్యాక్టరీలకు తగ్గింపు రేట్లలో విద్యుత్‌సరఫరా చేయబడుతున్నదని నీటిసరఫరా రేట్లు ఎక్కువ ఉన్నవోట్లు కొత్త పరిశ్రమలకు తగ్గింపు రేట్లలో నీటిసరఫరా చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కొన్ని పురపాలకసంఘాలను ఆదేశించిందని వారు వ్రాశారు.

తెల్లని మచ్చలు

చింతపడనక్కరలేదు. మా ఖ్యాతిగల ఆయుర్వేదమందులు ఎఱ, తెల్ల మరియు ఏయితర మచ్చలైన కొద్దిరోజులలో నష్టపర్చును. వేలాదిమంది దీనిని గొప్పగ పొగడుచున్నారు. ఒక చిన్న సీసా ధర రు. 10.

SHRI GIRJA PHARMACY 193
P. O. Katrisarai (Gaya)

కావలెను

పార్టు టైమ్ పనివారు

తమ మామూలు పనులకు యిట్టి భంగములు రానీయకుండా, తమ తీరిక వేళలో ప్రతిదినము పహార్‌పూరు బొమ్మధాలయ వారి ప్రకటన పత్రములను సంపంపెట్టి, నెలకు రు 25/- ల జీతము పొందవచ్చును. దరఖాస్తులను అభ్యర్థులు యే భాషలోనైనా వంపవచ్చును. అభ్యర్థి పేరు, అడ్రసు మాత్రం విడివిడిగా పెద్ద అక్షరములుగా ఇంగ్లీషులో వ్రాయవలెను. దరఖాస్తులను 30-4-63 తేదీలోగా లోపు క్రింది అడ్రసుకు చేరేట్లు పంపవలెను.

PAHARPUR OUSHADHALAYA
CALCUTTA-28



కుటుంబం అంతటికీ ఉపకరించే సముచితమైన సబ్బు

మార్గో సబ్బు

అతి నాజూకుగా, రమ్యమైన వాసనతోనే ఈ సబ్బు లభ్యం. పిల్లలకు అతి మృదువుగా వుండే చర్మాన్ని పరిపోషించడంలో సాటిలేనిది. శుద్ధిచేసిన వేపనూనెతో తయారుచేసి, మగంద పరిమళాలతో మేళవించబడిన ఈ సబ్బు చర్మవ్యాధు లన్నింటినీ నివారించి, శరీరానికి వన్నెలు తేవడంలో ప్రసిద్ధికెక్కినది.

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా. 29

దక్షిణ ఇండియా ఆఫీసు 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

విశాల హైదరాబాద్‌లో విద్యుత్ రేషనింగ్

వచ్చే ఏడాది తొలిగించే సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 13: వచ్చే సంవత్సరము నాటికి విశాల హైదరాబాద్‌లో నెలకొనిన విద్యుత్ రేషనింగ్ తొలగించబడవచ్చు

ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి చెప్పారు.

నిన్న సాయంత్రము కోఠీలో రాజా విలేకర్ల సమావేశంలో పాల్గొని పరిశ్రమలకు విద్యుత్ సరఫరా ఆధ్యక్షులు మంత్రిపై సూచన ఇచ్చారు. ప్రజలకు అవసరాలను తీరు టకుగాను ఏర్పడ్డ సమస్యలు మరుగుగా పొందుటకు యోగ్యత పొందుటలో ఎక్కువ వుల్పతి చేసుటకు సీ జరుగుతున్నట్లు మంత్రి తెలియజేశారు.

కావలెను

ఉద్యోగులు

హైదరాబాద్, ఏప్రిల్ 13: ప్రభుత్వమునకు సెక్రటరీ శ్రీ

వేరుశనగ ఎక్కువ పండించే మార్గాలు

నూనెను నబ్బులతయారీకి వాడరాదని ప్లానింగ్ కమీషన్ సంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: నబ్బుల తయారీకి వేరుశనగనూనెకు బదులు మోహ్వా, పిప్, కరంజ్ మొదలైన ఆహారేతర నూనెలను ఉపయోగించవలెనని ప్లానింగ్ కమీషన్ తాలూకు సహజనందదలనసంఘం సిఫార్సుచేసింది.

ఇప్పుడు మనదేశంలో తయారయే వేరుశనగ నూనెలో రెండు లేక మూడు శాతం నబ్బుల తయారీకి వినియోగమవుతోంది. ఈ సిఫార్సు ప్రకారం జరిగితే ఆనూనెకూడా దేశంలో వాడకానికీ, ఎగుమతికీ లభించగలదు.

ఈ సంఘం మనదేశంలో 'వేరుశనగ పంట' గురించి పరిశీలనజరిపి తయారుచేసిన నివేదికపై నిన్న శ్రీ శ్రీమన్నారాయణ్ అధ్యక్షతను జరిగిన ఒక సమావేశంలో చర్చ జరిగింది. వేరుశనగ ఉత్పత్తిని పెంచించేందుకు ఈ సంఘం చాలా సిఫార్సులుచేసింది. వీటిలో ముఖ్యమైనవి: రెండు పైరులు వేసే పద్ధతిని అవలంబించేటట్లు రైతును ప్రోత్సహించటం ద్వారా వేరుశనగ ఎక్కువగా పండే టట్టు చూడాలి. పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, బీహార్‌లలో దీనిని జరీఫ్ పైరుగా వేయవచ్చు. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మైసూర్, మద్రాస్, మహారాష్ట్రాలలో కోస్తా ప్రాంతాలలోనూ, కొత్తప్రాజెక్టు ప్రాంతాలలోనూకూడా ఎక్కువ ప్రదేశంలో వేరుశనగ వేసేటట్లు చూడవచ్చు.

మద్రాస్, మహారాష్ట్ర, మైసూర్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లలో మంచి రకం విత్తనాలు రూపొందించబడినాయి. వీటిని పరిశోధనశాలలోనూ, చేలలోనూ నాటించి చూచి, ప్రాంతానికి ఏది బాగా తగివుంటుందో నిర్ణయం చేయించాలి.

ఈ మాదిరి మంచి విత్తనాలు తయారు కాని రాష్ట్రాలు ఇరుగుపొరుగు రాష్ట్రాలనుంచి తీసుకొని ప్రయత్నించకూడాదు. కేవలం మంచి రకం విత్తనాల వాడకంవల్లనే దిగుబడి 15 శాతం పెరిగే సావకాశం కద కలదుక దీనికి అత్యంత ప్రాధాన్యమివ్వాలి.

వేరుశనగపిట్టు లు పాటే మంచి సేద్యాన్ని తయారుచేసేందుకు ప్రోత్సాహం ఇవ్వటానికి గాను కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ రు. 5000/-లు బహుమతి ప్రకటించితే బాగుంటుందని నిన్నటి సమావేశం నిర్ణయించింది.

వేరుశనగకు ఎక్కడ ఎటువంటి ఎరువు వేయాలో పరిశోధించేందుకు ఒక కార్యక్రమం అమలు జరపాలని కూడా అంగీకరించింది.

ఈ సమావేశంలో ప్లానింగ్‌కమిషన్ సభ్యుడు టి.ఎన్. సింగ్ ప్లానింగ్‌కమిషన్‌నూ, అహార వ్యవసాయశాఖనూ, భారత వ్యవసాయపరిశోధనా మండలికి చెందిన ప్రతినిధులు హాజరైనారు.

18 న సిద్ధిపేటకు కాంగ్రెసు అధ్యక్షుని రాక

జిల్లాకాంగ్రెసు కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాద్ ఏప్రిల్ 15: శ్రీ వేదాల వెంకట నరసింహారావు యం. యల్. సి మెదకుజిల్లా కాంగ్రెసు కార్యదర్శి ఇలా వ్రాస్తున్నారు: 'అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ఏప్రిల్ 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు సిద్ధిపేట వస్తున్నారు. వారివెంట కేంద్రరక్షణశాఖ వుత్పత్తిమంత్రి శ్రీ కొత్తఘంరామయ్య వస్తున్నారు. జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సభలో వారు ప్రసంగిస్తారు. వారి పర్యటనను కాంగ్రెసు కార్యకర్తలు ప్రజలు జయప్రదము చేయగలరని విశ్వసిస్తున్నాము. అక్కడి జరిగే బహిరంగమైన పూరేగింపులో జిల్లా నలుమూలనుండి జనసమువచ్చి పాల్గొంటారు.

ఇటీవల కేంద్రఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రవాగర్ వందర్శించినప్పుడు, కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ జాతీయ రక్షణనిధిని, రాష్ట్రం తరపున 1,90,000 గ్రాముల బంగారం, 5,83,000 గ్రాముల వెండి, 30 లక్షల లోళ్కం సమర్పించారు.

త్రిభాషా పథకం అమలుకు ఏర్పాట్లు

విద్యామంత్రుల సంఘం నిర్ణయాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: హైయ్యర్ సెకండరీ పాఠశాలలనుండి ఉత్తీర్ణులై వెళ్లే విద్యార్థులకు కనీసం మూడు భాషలలో సముచితజ్ఞానం ఉండాలని నేడు త్రిభాషా సూత్రం విద్యామంత్రుల ఆచరణ సంఘం అంగీకరించినట్టు తెలుసున్నది. ఆమూడు భాషలు; ప్రాంతీయభాష లేక మాతృభాష, హిందీ లేక వేరొక భారతీయభాష ఇంగ్లీష్.

త్రిభాషాసూత్రం నిర్ణయంలో ఇటీవలే [illegible] అమలులోనికి వచ్చిన [illegible] హిందీ మాట్లాడే ప్రాంతం నివాసులకు హిందీ మొదటివార్తు కలిగివున్నంది కాబట్టి మాతృభాషకారం రెండవపార్టు భాషగా హిందీతో దగ్గర సంబంధంగల సంస్కృతంవంటి భాషలనుగాక, వేరొక భారతీయ భాషను నేర్పాలని సభ్యులు అంగీకరించినట్టు తెలుస్తున్నది.

కేంద్ర విద్యామంత్రి, డా. కె. ఎల్. శ్రీమాలి అధ్యక్షతన తొలి సమావేశం జరిగింది. సంఘం సభ్యులైన 5 రాష్ట్రాల విద్యామంత్రులు సమావేశానికి హాజరయ్యారు. వారు శ్రీ పి. వి. జి. రాజు (ఆంధ్ర), శ్రీ ఎం. భక్తవత్సలం (మద్రాసు), ఆచార్య జుగ్‌లకిషోర్ (యు. పి.), శ్రీ దేవ్‌కాంత బరూవా (అస్సాం), శ్రీరాయ్ హరేంద్రనాథ్ చౌధరీ (ప. బెంగాల్.)

భాషలను నేర్పేవిషయంలో దేశమంతటా ఒకేవిధానం వుండాలనికోరటం వాంఛనీయం కాదని, ఆచరణ యోగ్యంకాదని డా. శ్రీమాలి అభిప్రాయం వ్యక్తంచేశారు. మంత్రులు వారి అభిప్రాయంలో ఏకీభవించారు. అయితే రాష్ట్రాలమధ్య సాంస్కృతిక సంపాదించిన [illegible] జాతీయ సమైక్యతకు [illegible] పుండటానికి కృషి జరగాలని వారన్నారు.

త్రిభాషా సూత్రం ఎలా పని చేస్తున్నదీ నేడు సభ్యులు పరిశీలించారు. రేపు తిరిగి సమావేశమై ఈ సూత్రం అమలుకు సంబంధించిన మరికొన్ని వివరాలను పరిశీలించి రాష్ట్రాలకు తమ సిఫార్సులను భాయు పరుస్తారు.

మాతృభాష, ప్రాంతీయ భాష వేరే నప్పుడు సందర్భంలో పిల్లలచేత వాడగు భాషలను చదివించవలసిన శ్రీ భక్తవత్సలం అన్నారు. వచ్చే [illegible] సమావేశంలో [illegible] తీసుకుంటున్నదని యు. పి. విద్యామంత్రి తెల్పారు.

ఆధ్యాత్మిక శక్తితో సర్వరోగనివారణ

ఇంగ్లీషు దంపతుల ఉద్యమం: మద్రాసుకు ఆగమనం

మద్రాసు, ఏప్రిల్ 15: ప్రస్తుతం ఈ నగరంలో ఉన్న ఒక ఆంగ్ల వనిక, ఆమె భర్త, ఏ వ్యాధినైనా తమ ఆధ్యాత్మికశక్తితో నయం చేయగలమని చెబుతున్నారు.

ఈ భార్యాభర్తలు అసలుపేరు విసర్జించి "అమెన్సీ" "ఉలిందు" అన్న పేర్లతో వ్యవహరిస్తున్నారు. భగవత్కృపవల్ల తమకీశక్తి లభించిందని వీరు అంటున్నారు. "మేము ఈ విద్యను నేర్చుకోలేదు; మరొకరికి నేర్పలేము"

"వ్యాధిగ్రస్తుల బాధను" నివారించేందుకని 12 సంవత్సరాల క్రితం తమ ఉద్యోగాలు మానుకుని బయలుదేరినప్పుడు "అమెన్సీ" ఒక న్యాయవాదిగాను, "ఉలిందు" టైపిస్టుగాను పనిచేసేవారు.

వీరు కొన్నిసంవత్సరాలపాటు ఆఫ్రికాలోగడిపి, గత సెప్టెంబరుమాసంలో బొంబాయికి వచ్చారు. ఆ తరువాత రాజస్థాన్‌లోనూ, ఢిల్లీలోనూ కొంతకాలం ఉండి, జనవరి 8వ తేదీన మద్రాసు వచ్చారు.

రోగిని స్పృశించినంతమాత్రాన వ్యాధి ఏమిటో తనకు తెలిసిపోతుందని ఉలిందు చెబుతున్నారు. "ఏవరికైనా రోగనివారణ ఎలా చేసుకోవచ్చునో మేము ప్రజలకు చెబుతున్నాం. మేము మందులేమీ ఇవ్వం. కొన్ని సందర్భాలలో ఎలాంటి ఆహారం తీసుకోవాలోమాత్రం చెబుతాం." అని ఆమె అన్నారు.

ఈ ఆధ్యాత్మికశక్తులు మీకుఎలావచ్చాయి? అని అడుగగా, ఆదిలో ఆ లాంటి శక్తులను గురించి తనకేమీ తెలియదని ఉలిందుచెప్పారు. కొన్ని సంవత్సరాలక్రితం ఆమె పెంపుడు కుక్కకు మంచిగాయం తగిలిందట. ఆమె ఆ కుక్కమీద చెయ్యివేసేసరికి, తన చేతినుంచి కుక్క శరీరంలోకి విద్యుచ్ఛక్తివంటి శక్తి ఏదో ప్రవహించి నట్లనిపించిందట. కుక్కగాయం పూర్తిగా నయమైపోయింది. ఈ అనుభవంతో తనలోఉన్న అద్భుతశక్తులను ఆమె గ్రహించగలిగింది.

ఆ తరువాత పరిందుకి కెనిపిల్లను లాకిందట. అసలు కెనపేని దగ్గరుంది మేస్కొన్న తరువాత ఆ పిల్ల సంగీతం వినికలిగి ది చూచిన వారందరూ ఆశ్చర్యపోయారు.

ఈ రెండవ సంఘటన తరువాత ఉలిందు నమ్మకం బలపడింది. బాధపడుతున్న జనానికి సేవచెయ్యాలని ఆమె, ఆమెభర్త నిశ్చయించుకున్నారు. ఇద్దరూ కలిసే సేవచేస్తున్నారు.

"మా చికిత్సకు నమ్మకాలతో సంబంధం లేదు. మా కేసుతంతలోనూ నమ్మకంలేదు. మత విశ్వాసాలు లేనివారికీ, అఖరికి జంతువులకు కూడా మేము చికిత్సచేయగలం" అని అమెన్సీ చెప్పారు.

వీరు జైపూర్‌లో ఉండగా వందలాది పేద వారి రోగాలు నయంచేశారట. సెక్కుచుంది వికలాంగులు కూడా మామూలు మనుష్యులయ్యారట.

"జైపూర్‌లో ఒక యాగిపిల్లను అనుగ్రహించాం. ఆ పిల్లకు నయం అయిందని మేము ఢిల్లీలో ఉండగా అమె తల్లిదండ్రులు వచ్చి చెప్పారు. మద్రాసులో ఒక బ్యాంకర్‌మృత్యుముఖంనుంచి తప్పించాము. అతడు అందుడు ఇప్పుడు నడుస్తున్నాడు. అతడి గుడ్డితనం పోగొట్టడానికి ఇప్పుడు ప్రయత్నిస్తున్నాం."

తాముచేసిన సేవకు ఈ సంవత్సరం ప్రతిఫలం ఏమీ తీసుకోరు

"వాలావంది మాకు భోజనం: చీరలు, పట్టు కూరలు ఇస్తూంటారు." అని వారు చెప్పారు, అమెన్సీ అద్దరుధోవతికట్టి చొక్కాతో దుక్కుంటారు. ఉలిందు చీరె, రవిక ధరిస్తారు.

"ఈ దుస్తులు మా జీవితానికి అనుగుణంగా ఉన్నాయి. కాబట్టి వీటినిధరించటం మాకు గర్వకారణం. మేము నిరాడంబరంగా జీవిస్తాం. మా వంట మేమే చేసుకుంటాం. సాత్విక ఆహారంమాత్రమే పుచ్చుకుంటాం. నిండులకు వెళ్లం."

అమెన్సీ, ఆయనభార్య త్వరలో జపాన్ వెళ్లాలనుకుంటున్నారు. మద్రాసుకు తిరిగి వచ్చినతరువాత, ఒక అనాథశరణాలయంలో స్థిరపడి, రోగులకు చికిత్సచేస్తూ కాలం గడపాలనుకుంటున్నారు. "నిజానికి మా కొక ఆశ్రమంలో ఉండాలని ఉంది" అని వారుచెప్పారు.

"భారతదేశం మానుంచి పొందినదాని కంటే మాకే యెక్కువగా వచ్చింది. నిరాడంబరత, ఉలకుంటు, ఇంకా ఆధ్యాత్మిక సూత్రాలు నేర్చుకున్నాం. మేము నిజంగా ఈ జీవితానికి, చెందినవారమనే అనుకుంటున్నాం. (వాపెన్)

ఖర్చు పద్దులపై చర్చకు గడువు

సభాపతి సూచనకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: బుధవారం సాయంత్రం 6 గంటలకల్లా, వివిధశాఖల ఖర్చు పద్దులపై చర్చ, పూర్తిఅయినా కాకపోయినా, ముగిసినట్టు ప్రకటించబడుతుందని సభాపతి నేడు లోక్‌సభలో ప్రకటించారు. కొంతసేపు చర్చ జరిగిన తర్వాత సభవారు దానికి ఆమోదం తెలిపారు.

శ్రీ మోరార్జీ దేశాయ్ చర్చకు మంగళవారం ప్రారంభంకావలసి, రేపు బుధవారం సాయంత్రం 7 గంటలవరకూ సాగవలసిందనీ అన్నారు. పద్దులపై అసలు చర్చ జరగకపోవటం సిద్ధాంతరీత్యా పూర్తిగా పొరపాటనీ, ఏకాంతమైనా అయినా, చర్చ జరగాలనీ ఆయన అన్నారు.

శ్రీ మహావీర్‌త్యాగి చర్చలను అనవసరంగా 'సాగదీయ' టాన్ని నివారించేందుకు ఈ 'ముగింపు' పద్ధతి వచ్చిందనీ, ఇప్పుడు అన్ని పక్షాలూ కలిసి ఈపద్ధతిపై ఇంతసేపు చర్చ అని నిర్ణయించుకుంటుంటే ఆపద్ధతిని అనుసరించటం ఉచితంకాదనీ అన్నారు.

'గుడ్ ఫ్రైడే' పై విద్యార్థుల తగాదా

సెలవుగా ఇవ్వనందుకు నిరసన, తరగతులనుండి నిష్క్రమణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15: 'గుడ్ ఫ్రైడే'ను సెలవుదినంగా ప్రకటించనందుకు నిరసనగా విశాఖపట్నం ఎ. వి. ఎస్. కళాశాల విద్యార్థులు 962 మంది గత శుక్రవారం కళాశాలకు పోయి కావడానికి నిరాకరించారని యిక్కడికి అందిన వార్తనుబట్టి తెలుస్తున్నది.

'గుడ్ ఫ్రైడే'ను సెలవుగా ప్రకటించమని విద్యార్థులు కోరినా సెలవు యివ్వలేదనీ, అందుమీదట కొద్దిమంది మినహా విద్యార్థులంతా తమ తమ తరగతులనుండి బయటకు నిష్క్రమించారని తెలిసింది.

పోలీసులు వెంటనే కళాశాల ప్రాంతానికి వెళ్లారు, కాని విద్యార్థుల నిరసన ప్రదర్శన ప్రశాంతంగానే జరిగిపోయింది.

పర్వత యుద్ధాలకు ఆయుధాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: పర్వతాలపై యుద్ధాలకు పనికివచ్చే ఆయుధాలను సరఫరా చేయవ సిందని భారతప్రభుత్వం యుగోస్లావియాను కోరివుండలేదని రక్షణమంత్రి శ్రీ మనన్ లోక్‌సభకు తెలియజేశారు.

పొదుపుకోసం అమృతాంజన్ అట్టపెట్టెల్లో వస్తోంది

నేడు మన దేశపు ఆదాయము రక్షణ కొరకు అవసరము. సాధారణంగా పరిచితమైన అమృతాంజన్ డబ్బా తయారుచేయడానికి కావలసిన టిన్‌రేకు నేడు జాతీయ అత్యవసరాలకు కేటాయింపబడినది. కాబట్టి దీనికి బదులు మేము క్రొత్త రకం పొదుపైన అట్టపెట్టె వాడుతున్నాము. ఇంతేగాకుండా పీసాలో నమ్మకమైన అమృతాంజన్ అందజేయడానికి మోసంచేయడానికి వీలులేకుండా 'అలు'కాప్ ('Alu'-cap) తో పీసా సీలు చేయబడింది.

పూర్వం ఎప్పటికంటే కూడా ఇప్పుడు మీకు అమృతాంజన్ ఎక్కువ అవసరము. కండలనొప్పులు, బెణుకులు, గుండె జలుబులు, కీళ్ళ నొప్పులు, ఆరోగ్యం చెరచి నీరసపరచి అధికంగా కావలసిన ఉత్పత్తులను తగ్గించే రోగాలు నిర్మూలించడానికి సహకరిస్తుంది.

అమోఘమైనది, మిత వ్యయంతో కూడినది, అనేక విధాల ఉపయోగపడేది.

అమృతాంజన్ అమోఘంగా పనిచేసే నొప్పుల నివారణిని మీరు కొనవచ్చు. ఇటువంటి మందులన్నిటికంటె దీనిలో గుణావహకమైన ఔషధాలు అధిక పరిమాణాల్లో ఉంటాయి.

దీనిలో ఏకమైయున్న మందులు బాధలను నివర్తించి వెంటనే ఉపశమనం కలిగించడానికి శరీర చర్మంలో అతి శీఘ్రంగాను లోతుగాను ప్రవేశిస్తాయి. ప్రతీసారీ మీకు ఏ నాలుగు పట్ల గింజల ఎత్తో అమృతాంజన్ కావలసి ఉంటుంది. ఇంట్లో ఇంటిల్లిపాదీ ఉపయోగించినా ఒక బుడ్డి వెలం తరబడి ఉపయోగానికి వస్తుంది.



గుండె జలుబు:
గుండె జలుబుకు ఉడుకుతున్న నీళ్ళలో అమృతాంజన్ వేసి ఆవిరి పీల్చండి. గుండెకు, పక్కలకు, గొంతుకు, వీపుకు అమృతాంజన్ తరవండి. కప్పుకు పడుకోండి. నిద్రలేచిన తరువాత మీ గుండె జలుబు మాయమౌతుంది.

తలనొప్పులు:
కొంచెం అమృతాంజన్ తీసుకొని నుదురుకి కణతలకు తరవండి. నొప్పి వెంటనే పోతుంది. దీని మాదైన వాసన ప్రసన్నవంతం చేస్తుంది.

నడుం నొప్పి:
వెనకభాగం బాగా అమృతాంజన్ దాని వెచ్చని నీళ్ళతో కాపడం పెట్టండి. అమృతాంజన్‌లోని గుణవహకమైన మందులు నొప్పి మండి శీఘ్రంగా ఉపశమనం కలిగిస్తాయి.

కీళ్ళ నొప్పులు:
తుడమలకు, పిక్కలకు, మోకాళ్ళకు రాత్రి పూట అమృతాంజన్ బాగా మర్దనా చేయండి. వీలైతే కాళ్ళకు వెచ్చని మేజోళ్లు తొడుక్కోండి పొద్దుటికి నొప్పులు మాయమౌతాయి.

అమృతాంజనము

ఆరోగ్యం ఇస్తుంది

అమృతాంజన్ లిమిటెడ్
14/15 లజ్ వర్సి రోడ్, మద్రాసు 4





రెండుదశలలో దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం అభివృద్ధి

యంత్రాలకోసం బ్రిటిష్ కంపెనీలకు ఆర్డర్లు: భిలాయ్, రూర్‌కేలాలలోకూడా విస్తరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 15: దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాన్ని అభివృద్ధి పరచేందుకు యంత్రాలు సరఫరా చెయ్యవలసిందని బ్రిటిష్ ఉక్కు కంపెనీలను కోరటం జరిగింది.

దుర్గాపూర్ కర్మాగారాన్ని పాలుపరి 30 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి చేసేందుకు అనువుగా అభివృద్ధి పరుస్తున్నారు. ఈ కార్యక్రమం రెండు దశలలో అమలు అవుతుంది. మొదటిదశలో జరిగే అభివృద్ధి పర్యాట్ల మూలంగా 1966 నాటికి ఉత్పత్తి 16 లక్షల టన్నులకు పెరుగుతుంది. రెండవదశ పర్యాట్లవల్ల 1972 నాటికి సాలీనా 30 లక్షల టన్నులకు ఉత్పత్తి పెరుగుతుంది.

ప్రభుత్వ రంగంలోని మిగతా రెండు ఉక్కు కర్మాగారాలలో తలపెట్టిన కొద్దిపాటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రభుత్వం ఆమోదించింది. భిలాయ్ కర్మాగారం ఉత్పత్తిని 25 లక్షల టన్నులనుంచి 32 లక్షల 50 వేల టన్నులకు, రూర్‌కేలా కర్మాగారం ఉత్పత్తి శక్తిని 18 లక్షల టన్నులనుంచి 25 లక్షల టన్నులకు అభివృద్ధి పరచాలని సంకల్పించారు. ఈ అభివృద్ధి తృతీయ పంచవర్ష ప్రణాళిక అంతమయ్యేనాటికి సాధించవలసి ఉంటుంది.

ఈ విధంగానే వ్యాపార రంగంలోని రెండు ఉక్కు కర్మాగారాలనుకూడా అభివృద్ధి పరుస్తున్నారు. టిస్కో కర్మాగారం ఉత్పత్తి శక్తిని 20 లక్షల టన్నులనుండి 27 లక్షల 50 వేల టన్నులకు, [illegible] కర్మాగారం ఉత్పత్తి శక్తిని 10 లక్షల టన్నులనుంచి 19 లక్షల టన్నులకు అభివృద్ధి పరచుకునేందుకు అనుమతించారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 42703.